Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, అక్టోబరు 14, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

కర్ణాటక ఓటర్ల జాబితా మోసాలపై సిట్ ఏర్పాటుకు సుప్రీం నో



2లో



ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా
పథకాలు అమలు కావాలన్నా.. హైడ్రా ఆగాలన్నా

## బిఆర్ఎస్ గెలవాలి

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లోని ఎస్ పీ ఆర్ గ్రాండ్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక. యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. రేవంతు రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని హామిలు ఇచ్చారు. బాండ్ పేపర్లు రాసి ఇచ్చారు. వంద రోజలు కాదు, 7వందల రోజులు దాటినా అమలు చేయడం లేదని అన్నారు. అందుకే రేవంత్ రెడ్డికి జుబ్లిహిల్స్ ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వసారు అని రేవంతు అంటడు. ఉద్యోగాలు రావాలన్నా, పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బిఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునితా గెలవాలి. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండు. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండు. బిల్డింగ్ పర్మిషన్ కు స్క్వేర్ ఫీట్ కు రూ. 75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40శాతం భూములు రాసివ్వాలట. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామం. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే

(మిగతా 2వ పేజీలో)

# రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై దృష్టిపెట్టాలి

### వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలి. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్ కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి . విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలి. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్ లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను అప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలి. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ తో లింక్ చేయాలని అన్నారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలి. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్ లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.





## మోడీని కలిసిన రామ్‌చరణ్



## ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం ::: మంత్రి పొంగులేటి



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా?


### లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ సింబల్ మీద పోటీ చేస్తున్నాడా?

### అనుమానం వ్యక్తం చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

ఇప్పుడు అందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేంద్రీకృతమైందని ఇప్పుడున్న పరిస్థితుల్లో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ సింబల్ మీద పోటీ చేస్తున్నాడా? అన్న అనుమానం కలుగుతోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ, ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థి గతంలో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ వచ్చిన తర్వాత, నేరుగా ఎంఐఎం అధినేత దగ్గరకు వెళ్లి కాళ్లమీద పడి ఆశీర్వాదం తీసుకున్నారు. దీన్నిబట్టి స్పష్టంగా తెలుస్తోంది.. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఎంఐఎంకి చెందిన వారే. గతంలో ఎంఐఎం గుర్తు 'పతంగి' మీద పోటీ చేశారు. ఇప్పుడూ ఎంఐఎంకు చెందిన వ్యక్తే, కానీ ఈసారి

(మిగతా 2వ పేజీలో)

# గేమ్‌ఛేంజర్‌గా విజయవాడ రహదారి



**హైదరాబాద్,అక్టోబరు 12 (వాయిస్ టుడే)**

తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రం విజయవాడ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గబోతోంది. 6-7 గంటల సమయాన్ని కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా ఒక బృహత్తర ప్రాజెక్టు శరవేగంగా ముందుకు కదులుతోంది. రెండు నగరాల మధ్య కొత్త 6-లేన్ల హైవే నిర్మించడం ద్వారా రెండు నగరాల మధ్య దూరం కేవలం 2 రెండు గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. సాధారణంగా ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి దాదాపు 5 నుండి 6 గంటల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో 235 కిలోమీటర్ల పొడవైన ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే, ఇది ఈ ప్రాంత కనెక్టివిటీకి ఒక గేమ్ ఛేంజర్ గా మారనుంది.ప్రస్తుతం విజయవాడ - హైదరాబాద్ మధ్య NH 65 ఉంది. ఇది నాలుగు లేన్ల రహదారి. దీన్ని 6 లేన్లకు విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దీనికి మోక్షం కలుగుతోంది. ఈ జాతీయ రహదారిని 6 లేన్లకు విస్తరించడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో దీన్ని ప్రమాదరహితంగా తీర్చిదిద్దనున్నారు. 2 గంటల్లో ప్రయాణం సాధ్యమయ్యేలా యాక్సెస్ కంట్రోల్ ఎక్స్ ప్రెస్ హైవేని నిర్మిస్తారు. అంటే ఇరువైపులా కంచె వేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తారు. తద్వారా గరిష్ట వేగం సాధ్యమవుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ నుంచి చౌటుప్పల్, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మునగాల, చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ వరకూ ఈ రహదారి ఉంటుంది.సాధారణంగా రోడ్డు ప్రాజెక్టుల్లో ఎదురయ్యే జాప్యాలకు భిన్నంగా, ఈ మెగా ప్రాజెక్టు పనులు శరవేగంగా కదులుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను వచ్చే ఏడాది మార్చి నాటికి ఖరారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేసి, రోడ్డును త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 6-లేన్ల హైవేను అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా, సమర్థవంతంగా, గరిష్ట వేగంతో

(మిగతా 2వ పేజీలో)




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ**

**22న నామినేషన్ల పరిశీలన, 24 వరకు నామినేషన్ల ఉప సంహరణ**

**పోలింగ్ వచ్చే నెల 11న పోలింగ్, 14న కౌంటింగ్**

హైదరాబాద్ అక్టోబర్ 13 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇవాళ్టి నుంచి ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది. 22న నామినేషన్ల పరిశీలన, 24 వరకు నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ కొనసాగనుంది. ఉప ఎన్నిక పోలింగ్ వచ్చే నెల 11న పోలింగ్, 14న కౌంటింగ్ జరగనుంది. 16న ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థా యిలో ముగియనుంది. షేక్‌పేట ఎమ్మా ర్వో కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సన్నద్ధతను ఆర్వో, ఏఆర్వోలతో సమీక్షించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ఈసీఐ నిబంధనలకు లోబడి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి సాయిరాంకు సూచించారు.

**ఆన్‌లైన్‌లో నామినేషన్ పత్రాలు..**

సువిధ పోర్టల్ ద్వారా నామినేషన్లు స్వీకరించే సమయం నుంచి ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకొని, ఆన్‌లైన్‌లోనే వివరాలు నమోదు చేయవచ్చు. అయితే ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేసినప్పటికీ స్వయంగా అభ్యర్థి హాజరు కావాల్సి ఉం టుంది. సంతకం, ప్రమాణం కోసం తప్పనిసరి. నామినేషన్ల స్వీకరణ గడువు సమయం ముగిసేలోగా హాజరు కావాల్సి ఉంటుంది.ఇక బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతా గోపీనాథ్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేయనున్నారు. ఇక నేడో రేపో బీజేపీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది.

వాయిస్ టుడే
మంగళవారం, అక్టోబరు 14, 2025

# నిజం, ధర్మం గెలుస్తాయి..

హైదరాబాద్ అక్టోబరు 13 : జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నిజం, ధర్మం కూడా బీఆర్ఎస్ పక్షానే ఉన్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ గురించి, రేవంత్ రెడ్డి గురించి హైదరాబాద్ నగర ప్రజలకు బాగా తెలుసని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదని అన్నారు. అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని గుర్తుచేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు సైతం ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కానీ, ఒక్క ముస్లిం ఎమ్మెల్సీ కానీ లేరని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పోటీ చేశారని, ఈసారి కూడా ఆయన టికెట్ ఆశిస్తారని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయనను తప్పించేందుకు కేవలం కాగితంపై 'ఎమ్మెల్సీ' అని రాసి మోసం చేశారని విమర్శించారు. అజారుద్దీన్‌కు ఇచ్చే ఎమ్మెల్సీ నిలబడదని రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని ఆయన తెలిపారు.కబరస్థాన్‌కు ఇచ్చిన స్థలం కూడా ఆర్మీకి చెందినదని, అది కూడా కోర్టులో నిలబడదని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పారని, అది కూడా కోర్టులో నిలబడలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసినా ప్రజలను మోసం చేయడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను, మైనార్టీలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు గట్టిగా బుద్ధి చెబితే, ఢిల్లీలోని అధిష్ఠానం సైతం ఉలిక్కిపడుతుందని వ్యాఖ్యానించారు.ప్రజలు మోసపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొందని అన్నారు. దుర్గాదేవిలాగా, కాళికాదేవిలాగా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని ఇప్పుడు ప్రతి మహిళ అంటోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ



దొంగ ఓట్లు నమోదు చేయించిందని ఆయన ఆరోపించారు. ఒక ఇంట్లో అయితే ఏకంగా 43 దొంగ ఓట్లు నమోదు చేయించారని అన్నారు. కాంగ్రెస్ ఒక్కో వర్గానికి చాలా బాకీ పడిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పెన్షన్ పెంపు, మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగ భృతి ఇలా అన్నీ కాంగ్రెస్ బాకీలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

# స్థానిక ఉద్యోగుల నియామకాలపైనే దృష్టి

## టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక ప్రకటన




న్యూ డిల్లీ అక్టోబర్ 13 : దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కీలక ప్రకటన చేసింది. హెచ్–1బీ వీసా ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నట్లు స్పష్టం చేసింది. స్థానిక ఉద్యోగుల నియామకాలపైనే దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ఓ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికాలోని టీసీఎస్ సంస్థలో ప్రస్తుతం సరిపడా హెచ్–1బీ ఉద్యోగులు ఉన్నట్లు చెప్పారు. 32,000 నుంచి 33,000 మంది ఉద్యోగులు ఉన్నారన్నారు. అందులో దాదాపు 11 వేల మంది హెచ్–1బీ వీసాపైన వచ్చినవారేనని తెలిపారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే భారత్ నుంచి దాదాపు 500 మందిని ఈ వీసాలపై అమెరికాకు పంపినట్లు వివరించారు. ఈ ఏడాది హెచ్–1బీ వీసా కింద కొత్త నియామకాలు చేపట్టే ప్రణాళిక లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్–1 వీసాల సదుపాయం కూడా ఉందని.. అవి హెచ్–1బీని భర్తీ చేయలేవని వెల్లడించారు.అమెరికా లో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్–1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుం‌ను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ చర్య భారతీయులపై తీవ్ర ప్రభావం పడనుంది.భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్–1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్) సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ (%ujా%) రెండోస్థానంలో నిలిచింది.యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024–25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్–1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్–1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్–1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

## ఎంత ఖర్చయినా సరే..
## మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం
## ::: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 13 : ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడారం పనులు సకాలంలో పూర్తి చేయడమే తన విధి అని అన్నారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష జరిపారు. నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మేడారంలో పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటూనే ఉంటామని, కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ. 101 కోట్లు కేటాయించామని తెలియజేశారు. అన్ని హంగులతో 90 రోజుల్లో పనులు పూర్తి చేయాలని, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ వేశామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధమని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# కర్ణాటక ఓటర్ల జాబితా
# మోసాలపైసిట్ ఏర్పాటుకు సుప్రీం నో



న్యూఢిల్లీ: బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. 'మేము పిటిషనర్ తరపు వాదనలు విన్నాం. ప్రజా ప్రయోజన పిటిషన్ (పిల్)గా దాఖలైన ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించడానికి మేము సిద్ధంగా లేము. పిటిషనర్ కావాలంటే ఎన్నికల సంఘం ముందు తన అభ్యర్థనను ఉంచవచ్చు'అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం తమ అభ్యర్థనపై నిర్ణయం తీసుకోవడానికి గడువు విధించాలని ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాది రోహిత్ పాండే చేసిన అభ్యర్థనను సైతం ధర్మాసనం త్రోసిపుచ్చింది. ఇలాంటి సందర్భాల్లో తగిన న్యాయ మార్గాలను అనుసరించవచ్చని సుప్రీం సూచించింది.

# పొంగులేటిపై
# వరంగల్ మంత్రులు గరం..గరం

వరంగల్, అక్టోబరు 12 : మంత్రుల మధ్య వివాదం ముదురుతోంది. వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేశారు.తెలంగాణ మంత్రుల మధ్య చెలరేగిన వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రుల మధ్య మనస్పర్థలు తమ కుటుంబ సమస్య లాంటిదన్నారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనతో మాట్లాడారని తెలిపారు. సమాచారం లోపం వల్ల చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, వాటిని పెద్దవి చేసి చూపొద్దని కోరారు. సీఎం రేవంత్ తో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.మంత్రి పొంగులేటిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనకు ఫిర్యాదు చేశారని తెలిపిన మహేశ్ కుమార్ గౌడ్.. ఈ సమస్యను తాను, సీఎం రేవంత్ పరిష్కరిస్తామన్నారు.వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. నిన్నటివరకు కొండా సురేఖ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఫిర్యాదు ఇచ్చారని భావించారు. కానీ, కొండా సురేఖతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీతక్క కూడా కంప్లైంట్ ఇచ్చినట్లు పీసీసీ చీఫ్ తెలిపారు. మేడారం జాతరకు సంబంధించిన అంశంలో మంత్రుల మధ్య వివాదం తలెత్తింది. మేడారం జాతర పూర్తిగా సీతక్క నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. కొండా సురేఖ దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తుంది.ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఇంఛార్జ్ మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడ దాదాపు 71 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను తన అనుచరులకు కట్టబెట్టాలని ప్లాన్ చేశారని మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే పనులకు సంబంధించి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నారు అంటూ కంప్లైంట్ ఇచ్చారు. మంత్రి పొంగులేటిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాయడంతో పాటు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కి ఫిర్యాదు చేశారు మంత్రి కొండా సురేఖ.దీనిపై స్పందించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.

### మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి..

మేడారం మాస్టర్ప్లాన్‌లో భాగంగా కొనసాగుతున్న పనులను మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి రావటంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఇద్దరు మంత్రుల మధ్య పంచాయితీ వెనుక మరో కారణం కూడా ఉందన్న టాక్ వినిపిస్తోంది. కాంట్రాక్ట్ పంపకాల్లో తేడాలవల్లే విషయం రచ్చకెక్కిందనే టాక్ నడుస్తోంది.తన జిల్లాలో..పైగా తన శాఖలో జరిగే పనుల్లో పొంగులేటి జోక్యం ఏంటని సన్నిహితుల దగ్గర కొండా సురేఖ వాపోతున్నారట. ఇదే విషయంలో అంతర్గత పోరు కాస్త ఇప్పుడు రచ్చకెక్కినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మధ్యే మంత్రి పొన్నం చేసిన దున్నపోతు కామెంట్స్‌పై పెద్ద దుమారమే లేచింది. దళిత సంఘాలు, మంత్రి అడ్లూరి డిమాండ్‌తో పెద్ద రచ్చ అయింది.దీంతో పీసీసీ చీఫ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి..పొన్నంతో క్షమాపణ చెప్పించి..అందరూ కలిసి టిఫిన్ చేసి ఇష్యూ సమసిపోయినట్లు చెప్పుకొచ్చారు. ఆ ఇష్యూ అలా చల్లబడ్డదో లేదో ఒక్క రోజు గ్యాప్లోనే మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ వార్ వెలుగులోకి వచ్చింది. మరి ఈ వివాదానికి పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ ఎలా ఫుల్ స్టాప్ పెడుతారో చూడాలి మరి. కాగా, ఇటీవల మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం విషయంలోనూ మహేశ్ కుమార్ గౌడ్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించారు. మంత్రులు పొన్నం, అడ్లూరి మధ్య రాజీ కుదర్చడంలో ఆయన కీ రోల్ ప్లే చేశారు.

## మోడీని కలిసిన రామ్ చరణ్



న్యూఢిల్లీ,అక్టోబరు 13 : ప్రముఖ తెలుగు నటుడు రామ్ చరణ్, ఆయన అర్ధాంగి ఉపాసన, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) ఛైర్మన్ అనిల్ కామినేనిల కృషిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. భారతదేశంలో ప్రాచీన క్రీడ అయిన ఆర్చరీకి తిరిగి ప్రా చుర్యం కల్పించేందుకు వారు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ మేరకు ప్రధాని తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఓ పోస్ట్ చేశారు.ఇటీవల న్యూఢిల్లీలో రామ్ చరణ్, ఉపా సన, అనిల్ కామినేని, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వీరేందర్ సచ్‌దేవ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే తొలి ఆర్చ రీ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వివరాలను వారు ప్రధానికి తెలియజేశారు. ఈ భేటీకి గుర్తుగా ఏపీఎల్ బృందం ప్రధానికి ఒక ప్రతీ కాత్మక విల్లును బహూకరించింది. రామ్ చరణ్ తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖల తరఫున ఉపాసన బాలాజీ విగ్రహాన్ని, సంప్రదాయ పూజా సామగ్రిని ప్రధానికి అంద జేశారు.ఈ సమావేశం అనంతరం రామ్ చరణ్ చేసిన ట్వీట్‌కు ప్రధాని మోదీ స్పంది ంచారు. "మిమ్మల్ని, ఉపాసన గారిని, అనిల్ కామినేని గారిని కలవడం సంతోషంగా ఉంది. ఆర్చరీ క్రీడను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి మీరు చేస్తున్న సమష్టి కృషి అభినందనీయం. ఇది అసంఖ్యాకమైన యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.అంతకుముందు, ఈ భేటీపై రామ్ చరణ్ మాట్లాడుతూ, "మన ప్రధానమంత్రిని కలవడం గౌరవంగా భావిస్తున్నాను. ఆర్చరీ మన సాంస్కృతిక వారసత్వంలో ఒక ముఖ్యమైన భాగం. ఏపీఎల్ ద్వారా ఈ క్రీడకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావాలన్నదే మా ఆశయం. భారతదేశంలో అద్భుతమైన ప్రతిభా వంతులు ఉన్నారు. వారికి అంతర్జాతీయ వేదికను అందించేందుకు ఈ లీగ్ దోహదప డుతుంది" అని వివరించారు. భారతీయ ఆర్చర్లకు ప్రపంచ స్థాయి శిక్షణ, పోటీ వేది కలు, అంతర్జాతీయ గుర్తింపు కల్పించడమే ఏపీఎల్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా
## పథకాలు అమలు కావాలన్నా.. హైడ్రా ఆగాలన్నా
# బిఆర్ఎస్ గెలవాలి

దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేంది. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారు. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేసారు. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు ప్రారంభించారు. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభించారు. రేవంతు ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించింది. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవని అన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల గెలుపు, హైడ్రా బాధితుల గెలుపు, మహాలక్ష్మి రాని అక్కా చెల్లెల్ల గెలుపు, పింఛన్లు రాని అవ్వాతాతల గెలుపు, నిరుద్యోగుల గెలుపు. రేవంతు రెడ్డి ఓడినా ఆయన ముఖ్యమంత్రి పదవి పోదు, ప్రభుత్వం పోదు. కాని రేవంతు రెడ్డికి అర్థం కావాలె. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్ ను, తెలంగాణను కాపాడుకోవాలని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా?
# లేక మజ్లిస్ పోటీ చేస్తుందా?

హస్తం గుర్తు మీద కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. ఇది ప్రజలను మోసం చేసే చర్యే.ఈరోజు ఎంఐఎం పార్టీ కాంగ్రెస్ మద్దతుతో గెలవాలనే ఆలోచనతో, ఎంఐఎంకు చెందిన అభ్యర్థిని కాంగ్రెస్ టికెట్ మీద పోటీకి దింపుతోంది.ఎంఐఎం%–%కాంగ్రెస్ మధ్య బంధం స్పష్టంగా కనపడుతోంది.గతంలో ఎంఐఎం బీఆర్ఎస్ తో కూడా కాపురం చేసింది. ఎంఐఎం మద్దతుతోనే గతంలో సిటీలో బీఆర్ఎస్ కొన్ని సీట్లలో గెలిచింది.గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం %–% రెండూ కలిసి సిటీని, జీహెచ్ఎంసీని నిర్లక్ష్యం చేశాయి.జూబ్లీహిల్స్ లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు సరిగా లేవు. ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేని నియోజకవర్గం జూబ్లీహిల్స్. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ ను విశ్వనగరంగా చేస్తామని చెప్పి, విషాదనగరంగా మార్చింది.కాంగ్రెస్ పార్టీ గెలిచాక వంద రోజుల్లో హామీలు పూర్తి చేస్తామని చెప్పారు. ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాలు చేశారు. కానీ ఇంతవరకు నెరవేర్చలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడేదంతా 420 కేసుల్లానే మిగిలింది.దేశ వ్యాప్తంగా, ఇటు తెలంగాణలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం స్పష్టంగా కనపడుతోంది. జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలి.తెలంగాణలో 8 ఎంపీ సీట్లలో బిజెపిని గెలిపించి ఆదరించారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కూడా బిజెపిని గెలిపించాలని కోరుతున్నాను. రేపు అసలైన ప్రతిపక్షంగా, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను నిలదీసి, వాటిని అడ్డుకుంటాం.బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ప్రజలకు లాభం లేదు. ఎందుకంటే ఆ పార్టీలోని నాయకులు ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారనేది తెలియదు.కాబట్టి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థికి అవకాశం ఇచ్చి, అసలైన ప్రతిపక్షంగా బలపరచి, అసెంబ్లీలో ప్రజావాణిని బలంగా వినిపించేలా బిజెపిని గెలిపించాలని కోరుతున్నాను.ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారు. బిజెపి ఖచ్చితంగా జూబ్లీహిల్స్ లో గెలుస్తుందని నమ్ముతున్నాను.జూబ్లీహిల్స్ ప్రజలందరూ రాజకీయ చైతన్యంతో ఆలోచించి, బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ , బిజెపి ఎస్టి మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ , పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు , తదితరులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన, వికసిత్ భారత్ లక్ష్యంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఈరోజు భారతీయ జనతా పార్టీలో వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అందులో భాగంగానే ఈరోజు ఖమ్మం నుంచి డాక్టర్ కాసాని మారుతి గౌడ్రితో పాటు లండన్ నుంచి ఎన్నారై శశి మరియు వారి బృందం బిజెపిలో చేరారు. అదేవిధంగా దేవరకొండ, నాగర్ కర్నూలు నియోజకవర్గాల నుంచి కూడా నాయకులు బిజెపిలో చేరారు.

## గేమ్‌ఛేంజర్‌గా విజయవాడ రహదారి

ప్రయాణించడానికి వీలుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. తద్వారా వేగాన్ని పెంచినా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూసుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్టు పూర్తయితే, కేవలం ప్రయాణ సౌలభ్యాన్ని మాత్రమే కాక, ఈ రెండు ప్రాంతాలు కూడా అభివృద్ధిలో గణనీయంగా మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. దూరం, సమయం తగ్గడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అంతేకాక ఈ రెండు నగరాలతో పాటు మార్గం వెంబడి పెట్టుబడులు కూడా పెద్దఎత్తున తరలి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద, ఈ కొత్త 6–లేన్ల రహదారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వృద్ధి, ప్రజల ప్రయాణానికి మరింత సౌలభ్యం చేకూర్చనుంది. కీలకమైన మౌలిక సదుపాయాల మార్పుకు నాంది పలకనుంది.





# మాజీ మంత్రులు కేటీఆర్,తన్నీరు,తలసాని తదితర ప్రముఖులతో కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సభలో ఎంపీ వద్దిరాజు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా రహమత్ నగర్ శివమ్మ పాపిరెడ్డి హిల్స్ లోని మైదానంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ సభకు కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కే.టీ.రామారావు,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి తదితర ప్రముఖ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## గ్యార్వి షరీఫ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 13(వాయిస్ టుడే) : శేరిలింగంపల్లి డివిజన్ లోగల వెజిటేబుల్ మార్కెట్ లో గ్యార్వి షరీఫ్ సందర్భంగా మార్కెట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అందరి సమక్షంలో జరుపుకునే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, యూసుఫ్, అక్బర్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, అజామ్, అజీమ్, సల్మాన్, మోయస్, శ్రీనివాస్, రాజు, లాల, చిన్న, రవి, ప్రభాకర్ రెడ్డి, షరీఫ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## భారతదేశంలో 3 కోట్లకుపైగా జంటలు వంధ్యత్వ సమస్యలను ఎదుర్కొంటున్నారు

ఇది దేశానికి అత్యవసరమైన ఫెర్టిలిటీ పరిశోధన అవసరాన్ని స్పష్టంగా చూపుతోంది. ఈ నేపథ్యంలో, ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రపంచ ప్రసిద్ధ రీప్రొడక్టివ్ మెడిసిన్ నిపుణుడు ప్రొఫెసర్ రాయ్ హెూంబర్గ్‌ను తన క్లినికల్ రీసెర్చ్ అడ్వైజర్‌గా నియమించినట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక నిర్ణయం ద్వారా ఫెర్టీ9, భారతీయ జనన ఆరోగ్య వ్యవస్థను గ్లోబల్ సైంటిఫిక్ నైపుణ్యంతో అనుసంధానించే దిశగా మరో మైలురాయిని చేరుకుంది. ఈ నియామకం ఇటీవల విజయవంతంగా ముగిసిన ఫెర్టీ9 అంతర్జాతీయ సదస్సు లిఫెర్టిజ్ఞాన్ 2025 అనంతరం చోటుచేసుకుంది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వందమందికి పైగా గైనకాలజిస్టులు, ఎంబ్రియాలజిస్టులు, మరియు ఫెర్టిలిటీ నిపుణులు సమకాలీన వైద్య ధోరణులు, సాంకేతికతలు, మరియు విధానాలపై చర్చించారు.



## రాష్ట్ర బంద్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలి

### బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (వాయిస్ టుడే): బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ రేపు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ చూస్తూనే ఉన్నాం ఏళ్ల తరబడి బీసీలకు రాజకీయ అన్యాయం జరుగుతూనే ఉంది. ఇక బీసీలం ఒకరికొకరం చేతులు కలుపుకొని బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేయడం తప్పదని అన్నారు. అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా ఎదిరించకపోవడం బానిసత్వం అవుతుందని అన్నారు. ఇప్పుడు నువ్వు తల ఎత్తి ప్రశ్నించకపోతే జీవితం మొత్తం తరతరాలుగా తలవంచకు బతకాల్సిందే. నువ్వు బీసీ వా రా... బయటికి మనకు కావాల్సింది సాధించుకుందాం. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి. తద్వారా బీసీలకు రాజకీయ అధికారం రావాలి. నువ్వు కదలక పోతే నిన్ను కదలకుండా చేస్తారు. ఈనెల 14న నిర్వహిస్తున్న రాష్ట్ర బందును మనమందరం కలిసి విజయవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఐకమత్యాన్ని చాటుదాం. మనమందరం ఐక్యంగా కలిసి పోరాడితేనే మన రిజర్వేషన్లు మనకు అమలవుతాయి. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు డాక్టర్ అరుణ్ కుమార్, సీనియర్ బిసి నాయకులు రామస్వామి, ఒంగోలు శ్రీనివాస్ యాదవ్, మరియు బీసీ సంఘాల నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.



## బిఆర్ఎస్ గెలుపు పక్కా.. మెజార్టీయే తేల్చాల్సి ఉంది

### బోరబండ డివిజన్ ఇంచార్జ్ ఎమ్మెల్యేలు

జూబ్లీహిల్స్, 13 అక్టోబర్( వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సోమవారం రోజున జూబ్లీహిల్స్ లోని ఎంపీ, ఎమ్మెల్యేస్ కాలనీలో డివిజన్ ఇంచార్జ్, బూత్ ఏజెంట్లతో నిర్వహించిన సమన్వయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మాజీ మంత్రి %ం% ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు , ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుత మరియు మాజీ ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరై జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ గెలుపుకై అనుసరించాల్సిన ఎన్నికల వ్యూహాలపై పార్టీ బూత్ ఇంచార్జీలు, బూత్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు పక్కా అని, మెజార్టీయే తేలాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలిపించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జీలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# "ఎపిటోమ్" సంస్థపై హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేసిన బాధితులు

హైదరాబాద్, అక్టోబర్ 13: పేదల భూములు మింగేస్తున్న ఎపిటోమ్ సంస్థపై బాధితులు, రైతులు పోరుబాట పట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవులమ్మనగారం, తంగడపల్లి గ్రామాల్లో "ఎపిటోమ్ ఇంటిగ్రేటెడ్ సిటీ" పేరిట జరుగుతున్న అక్రమ రియల్ ఎస్టేట్ కార్యకలాపాలపై నిరసన గళం విప్పారు. ఈ మేరకు సోమవారం నాంపల్లి లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను బాధితులు ఆశ్రయించి రైతులకు జరిగి అన్యాయం పైన లిఖితపూర్వకంగా ఆధారాలతో పత్రాలను హెచ్ఆర్సీ కార్యా లయంలో అందజేశారు. తమకు న్యాయం చేయాలంటూ హెచ్ఆర్సీ చైర్మన్ షమీం అక్తర్ కు బాధితులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హెచ్ఆర్సీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎపిటోమ్ సంస్థకు కేవలం 367 ఎకరాలకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ దానిని 1200 ఎకరాలకు విస్తరించి చట్టవిరుద్ధంగా భూములను ఆక్రమించిందని వారు ఆరోపించారు. పొలాలకు వెళ్లే నక్ష బాటలు, కుంటలు, చెరువులు కూడా ఆక్రమించి ప్లాట్లు విక్రయిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెందిన పేదల ఉపాధి భూములు, నిషేధిత భూములు కూడా ఈ వెంచర్‌లో కలిపేశారన్నారు. అనుమతులు లేకుండానే రోజుల్లోనే వందల ప్లాట్ల



రిజిస్ట్రేషన్లు చేశారని, తాము అభ్యంతరం వ్యక్తం చేస్తే.. రాజకీయ పెద్దల మద్దతు ఉందంటూ భయపెట్టి దాడులకు పాల్పడుతోందని తమ ఆవేదనను వెళ్లగక్కారు. అంతేకాదు రిజిస్ట్రేషన్ కోసం చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా.. రొటేషన్ బిజినెస్ చేస్తోందని వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 2021లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 2024లో పూర్తవుతుందని చెప్పినా, ఇప్పటి వరకు ఏ అభివృద్ధి పనులు జరగలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులకు ఈ అక్రమాలు గురించి తెలిసినా.. ఏ చర్యలు తీసుకోవడం లేదన్నారు. దేవులమ్మనగారం, తంగడపల్లి గ్రామాల్లో ఎపిటోమ్ వెంచర్స్ ఆక్రమణలపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై దాడులు, బెదిరింపులపై రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ, నిషేధిత భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. బాధిత వినియోగదారులకు న్యాయం జరిగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అక్రమాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన గణేష్ ఉత్సవ కమిటీ

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఛైర్మన్ సింగరి సుదర్శన్ రాజ్ కుమార్ శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్రను బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఉదయం రాజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వినాయకుడి చిత్రపటాలు, రుద్రాక్ష మాలలు బహుకరించారు.




## ఓటు చోరి సంతకం ప్రచార సమావేశం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజుల రామారం సత్యగౌరి కన్వెన్షన్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయుకులు బొంగునూరి కిషోర్ రెడ్డి,టి పి సి సి ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, కావలి గణేష్,నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంతకాల సేకరణ లో భాగంగా బొంగునూరి కిషోర్ రెడ్డి.తో పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.3,00,000/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 7 చెక్కులను లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దె నరసింహ, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాలకృష్ణ మరియు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో భారీగా పాల్గొన్న నియోజకవర్గం ప్రజలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యతిధిగా హాజరై నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఓటు చోరి పై అవగాహన కల్పించారు. అనంతరం సంతకాల సేకరణ లో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాసౌమ్యాన్ని ఖుని చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వన్ని మన ఏఐసీసీ ప్రియతమా నేత రాహుల్ గాంధీ అడ్డుకుంటున్నారు కాబట్టి వారికి అండగా మనం అందరం ఉండాలని కోరారు. ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి.. ఆ శక్తిని అంతం చెయ్యడం ఎవ్వరి తరం కాదని తెలిపారు.. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రియతమానేత రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతవకలు జరగకుండా ఉండేదుకు దేశం నలుమూలల ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజ్, సెక్రటరీ విశ్వనాథన్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఓటు చోరి సంతక ప్రచార సమావేశం నిర్వహించి ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే అని నియోజకవర్గం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు, సంక్షేమా సంఘాల నాయకులు, యువజన నాయకులతో పాటు పాల్గోన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

### పాల్గొన్న యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ సైదులు, సీఐ శ్రీనివాస్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు మండలం ఐనోల్, పెద్దకంజర్ల గ్రామాలలో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో ఐదవరోజు సోమవారం వాలంటీర్లు యోగాసనాలతో ప్రారంభించి, పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ఇంటింటికీ తిరుగుతూ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ప్రజలకు పల్స్ పోలియో చుక్కల ప్రాధాన్యత గురించి వివరించారు. వాలంటీర్లకు వివిధ అంశాలపైన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి.నరసింహులు, డాక్టర్ ఎం.మధుకర్ రావులు పాల్గొన్నారు. మధ్యాహ్నం లయన్ మర్రి ప్రవీణ్ మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసము గురించి విద్యార్థినులకు ఉపన్యాసం ద్వారా యాక్టివిటీ ద్వారా పాజిటివ్ థింకింగ్ అలవర్చుకోవాలని, మానసికంగా బలంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని ప్రేరణ కలిగించారు. దాదాపు మూడు గంటలు ఎటువంటి విరామం లేకుండా విద్యార్థులను చైతన్యం చేశారు. సాయంత్రం 6 గంటలకు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ సైదులు, సీఐ శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రపంచంలో ఎక్కువ మంది యువత కలిగిన భారతదేశం ఈ సమస్య వల్ల దేశాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. యువత దేశ నిర్మాణంలో కీలకపాత్ర వహిస్తుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఈ మహామారుని నిర్మూలించడానికి తమ వంతు బాధ్యతను తీసుకోవాలని సూచించారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్చెరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం..

పటాన్చెరు: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు రావడంతో పాటు, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు వివిధ పరిశ్రమల సహాయ సహకారాలతో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మన ఊరు మన బడి పథకం ద్వారా 67 లక్షల రూపాయలతో నిర్మించిన 4 అదనపు తరగతి గదులు, ఆర్డిసి కాంక్రీట్ ఇండస్ట్రీస్ సి ఎస్ ఆర్ నిధులతో 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మరో రెండు అదనపు తరగతి గదులను సోమవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వసతులతో విద్యాబోధనను అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పది లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలకు రంగులు వేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, ప్రమోద్ గౌడ్, ఆర్డిసి పరిశ్రమ ప్రతినిధి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భద్రత నియమాలు పాటించి ప్రమాదాల నుంచి కాపాడుకోవాలి: ప్రవీణ్ కుమార్, లేబర్ ఆఫీసర్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (వాయిస్ టుడే): ప్రతి ఒక్కరు పని ప్రదేశాల్లో భద్రత నియమాలు పాటిస్తూ విధులను నిర్వహించి మనకు మనమే ప్రమాదాల నుండి రక్షించుకోవాలని పటాన్ చెరువు లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ లేబర్ సెల్ జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ ఆహ్వానం మేరకు బీహెచ్ఈఎల్ టౌన్షిప్ ను ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు మరియు లేబర్ లకు భద్రతా ప్రమాణాలపై ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. మొదటిసారిగా హాజరైన లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ కు తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ జనశక్తి మజ్దూర్ సబ అధ్యక్షులు సురేందర్ పుష్పగుచ్ఛం తో అభినందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి పెంటయ్య, చారి, జనార్ధన్,సూర్యనారాయణ, ఏం పెంటయ్య, నీరుడి రాజు,శివ, అరుణ్ కుమార్, చాంద్,గౌస్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) బాంబే సహకారంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ %-% టెక్ ఫెస్ట్, ఐఐటీ బాంబే యొక్క ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. గీతంలోని ఈఈసీఈ విభాగంతో పాటు జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహించిన ఈ టెక్ ఫెస్ట్ జోనల్స్ పోటీలు విద్యార్థులలో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే సమయంలో వారి నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందించారు.

హైదరాబాదు ఎడిషన్ లో నాలుగు ప్రధాన పోటీలు జరగ్గా, ఈ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

కోడ్ కోడ్: ఆన్ లైన్ కోడింగ్ ఛాలెంజ్ (తొమ్మిదో తరగతి నుంచి ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థుల వరకు)

మెష్ మెరైజ్: లైన్ ఫాలోవర్ రోబోటిక్స్ ఛాలెంజ్

కోజ్మో క్లెంచ్: పిక్ అండ్ ప్లేస్ మాన్యువల్ నియంత్రించే కంట్రోల్డ్ బాట్ పోటీ

టీఎఫ్ వో (టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్): పాఠశాల విద్యార్థుల కోసం టెక్నికల్ క్విజ్ (8-10 తరగతులు)

గీతంలోని ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది సమన్వయంలో దాదాపు 400 మందికి పైగా ఔత్సాహిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు అసాధారణమైన సృజనాత్మకత, బృంద కృషి, ఆవిష్కరణలను ప్రదర్శించి విజయవంతంగా ముగిశాయి. ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం.గౌరీశంకర్, ఎ.వేణురెడ్డి తదితరులు అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించి, విజయవంతం చేయడానికి కృషి చేశారు.



## క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ప్రోత్సాహం అందిస్తే.. అద్భుతమైన విజయాలు సాధిస్తారని.. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతున్న ఇద్దరు క్రీడాకారులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆర్థిక సహకారం అందించి వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉషూ (కిక్ బాక్సింగ్) రాష్ట్ర స్థాయి పోటీల్లో బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం. అశ్విని అండర్ 17 విభాగంలో బంగారు పతకం సాధించింది. త్వరలో కాశ్మీర్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రుత్విక రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.

ఈ మేరకు సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని కి 30 వేల రూపాయలు, రుత్విక రెడ్డికి 40 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి అందజేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో మెరుగైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో పటాన్చెరు పేరును నిలబెట్టాలని కోరారు. క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులను క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఫిజికల్ డైరెక్టర్ అమూల్యను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, పటాన్చెరు సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకార్డులకు వచ్చే నెల నుంచి రేషన్

### 1.54 లక్షల కుటుంబాలకు లబ్ధి



హైదరాబాద్: గ్రేటర్ పరిధిలో తాజాగా మంజూరైన 1.54 లక్షల తెల్ల రేషన్కార్డులకు వచ్చే నెల నుంచి సన్నబియ్యం సహా ఇతర నిత్యావసర సరకులు ఇచ్చేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. జులైలో మొదటి దశగా కార్డులు జారీ చేసిన ప్రభుత్వం.. తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు కార్డులను మంజూరు చేసింది. నగరవ్యాప్తంగా సుమారు 6 లక్షల దరఖాస్తులు రాగా 1,54,276 కుటుంబాలను అర్హులుగా గుర్తించి కార్డులను జారీ చేసింది. ఈ కార్డుల ద్వారా 5.77 లక్షల మందికి లబ్ధి కలగనుంది. కొత్తగా మంజూరైన కార్డులకు నవంబరు నుంచి రేషన్ పంపిణీ చేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్త కార్డులకు 3,463 టన్నుల బియ్యం అవసరం అవుతాయని అంచనా వేశారు. కొత్తగా వచ్చే దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని, తాజాగా మంజూరవుతున్న కార్డుల సమాచారం ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తున్నామని అధికారులు తెలిపారు.

## ఆసిఫ్ను సన్మానించిన ఎమ్మెల్యే మాధవరం



బోయిన్ పల్లి, అక్టోబర్ 13: (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హాస్మత్ పెట్ ముస్లిం బస్తి మదర్సాలో కూకట్ పల్లి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్ భాయ్, కుమారుడు సయ్యద్ ఆసిఫ్, కురాన్ పూర్తి చేసిన సందర్భంగా ముస్లిం విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మరియు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ హాజరై సయ్యద్ ఆసిఫ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు తోటి విద్యార్థులు ప్రార్థనలు చేసి ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మేడ్చల్ మల్కాజిగిరి మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్ భాయ్, మక్కల నర్సింగ్ రావు, ఖదీర్ బాయ్, ఇలియాజ్, ఇమ్రాన్ భాయ్, బుర్రి యాదగిరి, మిరాజ్ భాయ్, మల్లేష్ యాదవ్, కుమ్మరి దేవేందర్, రాజు గౌడ్, శ్యామ్, మోహన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచనలు

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 అర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా స్థానిక సంస్థలు, అదరపు కలెక్టర్ భాస్కరరావు,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, తో కలసి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జగదేవపూర్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా నాయకుడిని.. ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తా

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):- జగదేవపూర్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో జగ్దేవ్ పూర్ రోడ్డు విస్తరణ పనులను, టవర్ లైన్ షిఫ్టింగ్, ఫుట్ పాత్ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధే తన ధ్యేయమంటూ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దాలను అంచలవారిగా అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, ఎంపీల సహాయ సహకారాలు తమకు ఎల్లప్పుడూ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భువనగిరి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు కావాలన్నా తనకు వెంటనే ఫోన్ చేయాలని, లేనియెడల క్యాంప్ ఆఫీసులో నిత్యం తమను కలవవచ్చని ఆయన వివరించారు. ప్రజల కోసమే తాను ప్రజానాయకుడిగా ఎదిగానని.. ప్రజలు తనను ఆధారాభిమానంతో భువనగిరి ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని అందుకు వారి రుణం తీర్చుకునేందుకు ఎల్లప్పుడూ కంకణం బద్ధుడనై ఉన్నానని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైజ్ చిస్తీ,మున్సిపల్ కమీషనర్,మున్సిపల్ డీఈ, ఎలక్ట్రిసిటి డీఈ, ఏడీ, తదితర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను గుడ్డిగా నమ్మొద్దు..


## పార్ట్ టైం జాబ్స్, బంపర్ ఆఫర్లు, లక్కీ డ్రా బహుమతులు అంటూ సైబర్ మోసాలు..

## అపరిచితులు పంపే లింకులు డౌన్లోడ్ చేయకూడదు.. తెలంగాణ పోలీస్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (వాయిస్ టుడే): పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మవద్దని తెలంగాణ పోలీస్ హెచ్చరించింది. తెలియని వ్యక్తులు పంపే షాపింగ్ ఆఫర్స్, లక్కీ డ్రా ద్వారా కారు, ద్విచక్ర వాహనలు లేదా బహుమతులు గెల్చుకున్నారనే మోసపూరిత లింకులను, (APE ఫైల్స్) క్లిక్ చేసి డౌన్లోడ్ చేయవద్దని, పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరిట వచ్చే ప్రకటనల లింకులను ఇతరులకు ఫార్వార్డ్ చేయవద్దని సూచించింది.

### సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి?

సైబర్ మోసగాళ్లు తెలియని వ్యక్తులకు, ముఖ్యంగా నిరుద్యోగులకు, మహిళలకు ఇంట్లోనే ఉండి డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపిస్తారు. కేవలం మీ వద్ద స్మార్ట్ ఫోన్ ఉంటే చాలని లక్షలు సంపాదించవచ్చని ప్రేరేపిస్తారు, లేదా మీ మొబైల్ నెంబర్ పై లక్కీ డ్రా ద్వారా కారు, బైకులు లేదా బహుమతులు గెలుచుకున్నారని వాటిని మీ సొంతం చేసుకోవాలంటే, మీ మొబైల్ కి వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా (APE) ఫైల్స్ వంటి లింకులు పంపి వాటిని డౌన్‌లోడ్ చేయమని అడుగుతారు. ఆ ఫైల్స్ డౌన్‌లోడ్ చేయడం ద్వారా లేదా ఇతర సూచనలు పాటించడం వల్ల, మీ మొబైల్ ఫోన్ సైబర్ నేరగాళ్ల కంట్రోల్ లోకి వెళ్ళిపోతుంది. తద్వారా మీ ఫోన్లో ఉన్న విలువైన సమాచారం నేరగాళ్ల చేతికి అందుతుంది. ఈ కారణంగా మీ ఖాతాలోని డబ్బులు ఆన్లైన్ ద్వారా కాజేసే ప్రమాదం ఉందని సైబర్ క్రైమ్స్ పోలీసులు సూచిస్తున్నాయి.




### సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బు పోగొట్టుకుంటే ఏం చేయాలి?

తెలియక లేదా అత్యుత్సాహంతో సైబర్ నేరగాళ్ల పంపే లింకులు డౌన్లోడ్ చేయడం ద్వారా లేక వారి సూచనలు పాటించడం కారణంగా మీ ఖాతాలోని డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. మోసపోయారని గ్రహించిన మొదటి గంటలోనే ఫిర్యాదు అందితే పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్ లో 1930 అనే నంబర్ ని సేవ్ చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.




### ఇవి పాటించండి.. సైబర్ క్రైమ్స్, పోలీస్ అధికారులు..

పార్ట్‌టైమ్, బంపర్ ఆఫర్స్, లక్కీ డ్రా ద్వారా బహుమతులు గెల్చుకున్నారని తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లకు స్పందించడం, లింకు క్లిక్ చేయడం, అటువంటి ప్రకటనలను ఫార్వార్డ్ చేయడం వంటివి చేయకూడదు.

అపరిచితులు పంపే లింకులు లేదా ఫైల్స్ డౌన్‌లోడ్ చేయవద్దు. నమ్మదగిన, విశ్వసనీయమైన జాబ్ పోర్టల్స్‌లో మాత్రమే ఉద్యోగాల కోసం వెతకండి.

మీ ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు.

గ్యాస్ ఏజెన్సీ లేదా బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఎస్ఎంఎస్ లేదా వాట్సప్ ద్వారా వచ్చిన ఓటీపీ, ఆధార్ మరియు ఇతర వివరాలు తెలుపకూడదు.




## మదర్ డైరీ రక్షణ కోసం ఆలేరులో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- పాల రైతుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 5 రూ.ల ఇంసెంటివ్ వెంటనే చెల్లించాలని,మదర్ డైరీని కాపాడుకొని ప్రజలను అదుకుందామని,అఖిలపక్షం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఆలేరు, యాదాద్రి భువనగిరి జిల్లాలో మదర్ డైరీని రక్షించుకోవడం,పాల రైతుల హక్కులను కాపాడుకోవడం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆలేరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ,పాల రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాల రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన లీటరుకు ?5 ఇన్సెంటివ్‌ను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలి అని వారు కోరారు."మదర్ డైరీ రైతుల ఆదాయానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారం. దాన్ని కాపాడుకోవడం అంటే ప్రజల జీవనోపాధిని రక్షించుకోవడమే" అని తెలిపారు.మదర్ డైరీ రక్షణకు సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులు, పాలు సరఫరా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు మద్దతుగా ముస్లిం మైనారిటీ సోదరులు

### భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు



జూబ్లీహిల్స్ 13 అక్టోబర్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని యూసఫ్ గూడా, రహమత్ నగర్, వెంగళరావునగర్ లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా... ప్రతి సమస్యను ఎన్నికలు అయిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

### ముస్లిం మైనారిటీల మద్దతు..

నడుస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ముస్లిం మైనారిటీ ల నుండి పెద్ద ఎత్తున మద్దతు పెరుగుతోంది. ఆదివారం పలువురు ముస్లిం మైనారిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి తామంతా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ మునుపెన్నడూ చూడని అభివృద్ధిని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అభివృద్ధి చేసి తీరుతామన్నారు. గత పాలకులు నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 140 కోట్లు విలువ కలిగిన సిసి రోడ్లు, డ్రైనేజ్ , తాగునీరు, కమ్యూనిటీ హాల్స్ , అంగన్వాడి కేంద్రాలు వంటి సదుపాయాలను కల్పించేందుకు ఇప్పటికే శంకుస్థాపనలు జరిగాయి అన్నారు. ప్రజలందరూ రానున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్యార్మీ షరీఫ్ వేడుకలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్ చెరు : పటాన్‌చెరు డివిజన్‌లోని కటికే బస్తీ పాత మార్కెట్ వదల ఘౌస్-ఎ-పాక్ చిల్ల సమీపంలో స్థానిక ముస్లిం యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ వేడుకలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ పట్టణ అధ్యక్షులు భారత్, కార్ రాజు, అజ్మత్ (అజ్జు), అఫ్జల్, కళ్యాణ యాదవ్, పవన్, నరేష్ ,సుభాష్, షహీద్, రెహమాన్ పాల్గొన్నారు.

## సీఏఎస్ ఇంటర్వ్యూల్లో ప్రమోషన్లు దక్కని అధ్యాపకుల నిరసన

నాచారం (వాయిస్ టుడే): ఇటీవల ఓయూలో నిర్వహించిన కేరియర్ అడ్వాన్స్ మెంట్ స్కీం ఇంటర్వ్యూలలో ప్రమోషన్స్ లభించనీ పలువురు అధ్యాపకులు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ యూజిసి నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా సిఏఎస్ ఇంటర్వ్యూలు నిర్వహించి 48 మంది అధ్యాపకులకు ప్రమోషన్స్ ఇవ్వకుండా రిజెక్టు చేశారనీ అన్నారు. దీనిపై యూనివర్సిటీ అధికారులు స్పందించి ఇంటర్వ్యూలను రీ వేరిఫై చేసి తమకు ప్రమోషన్స్ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ విషయమై మంగళవారం సైన్స్ కాలేజీ ముందు ధర్నా కార్యక్రమం, ఈ నెల 15న ఆర్ట్స్ కాలేజీ నుంచి వీసి బిల్డింగ్ వరకు మహా ర్యాలీ తదితర నిరసన కార్యక్రమాలు నిర్వహించనునట్లు వారు పేర్కొన్నారు.



## చేవెళ్ళ మున్సిపల్ కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో పోలీసుల తనిఖీలు

చేవెళ్ల...అక్టోబర్ 13(వాయిస్ టుడే)చేవెళ్ళ పోలీస్ స్టేషన్ ఎస్సై శిరీష ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ లు నిర్వహించారు. ఎవరైనా హెల్మెట్ లేకుండా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. బైకు నడుపుతున్న వారికి వెనకాల కూర్చున్న వారికి ఇద్దరికీ తప్పనిసరిగా హెల్మెంట్ ఉండాలని వాహనదారులకు సూచించి, వాహనదారులకు కౌన్సిలింగ్ చేశారు.

ఫోర్ వీలర్ నడుపుతున్న వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనం నడపాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత వాహనదారుల ప్రతి ఒక్కరిదీ అని స్పష్టం చేశారు. రోడ్డు మీద వాహనం నడుపుతున్నప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.నిబంధనలుఉల్లంఘించకుండా ప్రయాణం చేయాలని కోరారు. చేవెళ్ల బస్టాండు నుండి షాద్ నగర్ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు లో ఫుట్ బోర్డు మీద ప్రయాణం చేస్తున్న విద్యార్థులను గమనించి బస్సు ఆపి... వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఫుట్ బోర్డు మీద ప్రయాణం ప్రమాదకరమని తెలియజేసి ఫుట్ బోర్డు మీద ప్రయాణం చేస్తున్న వారిని లోపలికి పంపించారు. బస్సు డ్రైవర్ తో మాట్లాడి సూచనలు చేశారు.





## ఎస్ ఆర్ ఎస్పీ స్టేజ్- 2కు దివంగత నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును నామకరణం చేస్తామని సీఎం ప్రకటించడం సంతోషకరం

### – ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతిది ):- స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఎస్ ఆర్ ఎస్పీ స్టేజ్- 2కు దివంగత నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును నామకరణం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. తుంగతుర్తి లో జరిగిన స్వర్గీయ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,సంస్మరణ సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్,ఇతర ఎమ్మెల్యేలు జన స్వాగతం పలికారు.



## జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థిగా హైదరాబాద్ యూత్ కరేజ్. సల్మాన్ ఖాన్

జూబ్లీహిల్స్, 13 అక్టోబర్ (వాయిస్ టుడే ): ఉపఎన్నికల బరిలో నిలిచారు. సోమవారం నాడు బోరబండ స్వరాజ్ నగర్ మసీదు వద్ద నుంచి ఆయన తన మద్దతుదారులతో ర్యాలీగా బయలుదేరి షేక్పేట్ మండల కార్యాలయం లో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమైంది.



## జనతానగర్ బస్తీలో నీటి కాలుష్యం, శానిటేషన్ సమస్యలపై బస్తీలో కార్పొరేటర్ పర్యటన

కూకట్‌పల్లి, అక్టోబర్ 13(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని జనతానగర్ బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న లో ప్రెషర్ నీటి ఒత్తిడి, కలుషిత నీటి సరఫరా, శానిటేషన్ సమస్యలపై స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వాటర్ పొల్యూషన్ టెస్ట్‌లు నిర్వహిస్తూ, అక్కడి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఏఎంఓహెచ్ అధికారితో టెలిఫోన్‌లో మాట్లాడి, ఫీల్డ్‌లో పనిచేయని ఎస్‌ఎఫ్‌ఏ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు."ప్రజా సేవలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన తేల్చిచెప్పారు."ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన నీరు, శుభ్రమైన పరిసరాలు అందే వరకు మా పోరాటం ఆగదు," అని కార్పొరేటర్ మహేందర్ హామీ ఇచ్చారు. కాలుష్య నీటి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించకపోతే, ప్రజల తరపున ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం వస్తుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మూసాపేట డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమీన్ పూర్ సంఘటనపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కి పిర్యాదు చేసిన గడీల శ్రీకాంత్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 1016 లో జతుగుతున్న అక్రమాలపై కూడా విచారణ జరపాలని కోరారు. ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి చేసిన అక్రమాలపై ధ్వజమెత్తి బాధితుల తరపున నిలిచి పోరాడిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కి అమీన్ పూర్ కమిషనర్ జ్యోతి రెడ్డి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి,%ూూ% పవన్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి చేసిన అక్రమాలపై పిర్యాదు చేయడం జరిగింది. పదవి కాలం ముగిసిన తరువాత కూడా మున్సిపల్ ఆఫీస్ అడ్డాగా చేసుకొని అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి అక్రమ వసూళ్లు చేస్తూన్న పాండురంగారెడ్డి మరియు ఆయనకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ జ్యోతి రెడ్డి పై చట్ట పరమైన చర్యలు తీసుకొని బాధితులకు వీరి ఆగడాల నుండి విముక్తి కలిగేలా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ప్రముఖ కాపు నాయకులు దాసరి రామును పరామర్శించిన మున్నూరు కాపు నాయకులు

గుంటూరు (వాయిస్ టుడే) : ప్రముఖ కాపు నాయకుడు దాసరి రాము కూతురు యుక్త వయసులో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందడం పట్ల మున్నూరు కాపు నాయకులు సంతాపం తెలిపారు. మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, GMA కన్వీనర్ రజినీకాంత్ సంగాని, వాయిస్ టుడే ఎండీ కొత్త లక్ష్మణ్ పటేల్ మంగళవారం గుంటూరులోని దాసరి రాము నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "దాసరి రాము సౌత్ ఇండియా కాపు సమాజానికి ఎనలేని సేవలు అందించారు. అలాంటి మంచి మనసున్న నాయకుడికి ఇలాంటి కష్టం రావడం చాలా బాధాకరం" అని తెలిపారు. కూతురు మరణ వార్త విని కాపు సమాజం అంతటా దిగ్భ్రాంతి వ్యక్తమైందని, ఈ కష్ట సమయంలో దేవుడు రాముకు మరియు ఆయన కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన సేవలు కాపు సమాజానికి అత్యంత అవసరమని, ఎప్పటిలాగే సమాజ సేవలో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో భాశెట్టి ప్రసాద్ మరియు కాపు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆధ్యాత్మిక ధార్మిక ప్రచార కార్యక్రమాలు

ంకరీంనగర్,అక్టోబర్ 13(వాయిస్ టుడే): శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆధ్యాత్మిక ధార్మిక ప్రచార కార్యక్రమంలో భాగంగా అశోక్ నగర్ మాజీ కార్పొరేటర్ బ్రహ్మశ్రీ వెంకటరమణ ఉమారాణి స్వగృహమున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి" పూజ-సత్సంగం-భజన" కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.విశ్వబ్రాహ్మణ వేద పండితులు బ్రహ్మశ్రీ యాష్వాడ రాకేష్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించి,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి రచించిన కాళికాంబ సప్తశతకం గూర్చి బోధించారు. గురుస్వాములు బ్రహ్మశ్రీ సిరికొండ సత్యనారాయణ కాలజ్ఞాన ప్రవచనములు తెలియజేశారు. ముఖ్యఅతిథి నర్సింగరావు గురు స్వామి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు సబ్బండ జాతుల గురువుగా అభివర్ణిస్తూ,వారి కాలజ్ఞానాన్ని ,స్వామివారి రచించిన రచనలను,తత్వ బోధనలను వివరించారు.ప్రచార సమితి సభ్యులు ,స్వామివారి భక్తులు స్వామివారి చూర్ణిక చదువుతూ,, భజనలు చేయగా,స్వామివారికి నైవేద్యం నివేదన చేసిన తదనంతరం మహిళా మణులు కర్పూర మంగళహారతులు స్వామి వారికి అందించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు రవీంద్ర చారి, అనసూరి రమేష్, గజ్జేల హరిహరాచార్యులు, తిప్పారం శ్రీనివాస్,కదుకూరు రమేష్, శ్రీమంతుల బ్రహ్మయ్య,శ్రీమంతుల సదాశ్రీ,దేన్నానోజ బ్రహ్మాచారి, గొట్టిముక్కల మహేష్,గోపి కట్ట పార్థసారథి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజలలో పాల్గొన్న సుడా చైర్మన్

### ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్,అక్టోబర్ 13(వాయిస్ టుడే): కరీంనగర్ నగర విలీన గ్రామం బొమ్మకల్ మరియు కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్దుంపూర్, చర్లభుత్కూర్,చామన్ పల్లి,జూబ్లీ నగర్ గ్రామాల్లో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు భూమిపూజ కార్యక్రమాలలో విస్తృతంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని పనులు ప్రారంభించి లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఆనాడైన ఈనాడైన ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు కట్టించడం జరుగుతుందని మిగితా ప్రభుత్వాలు మాటల వరకే పరిమితం అయ్యాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్హులై ఉండి ఇళ్లు మంజూరు కాక మిగిలిపోయిన ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో తప్పకుండా మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాలలో బ్లాక్ అధ్యక్షులు సాయిని తిరుపతి, మండల్ అధ్యక్షులు కామరెడ్డి రాంరెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, మీసాల సాయిలు, గంగయ్య,నరసయ్య,కూర నరేష్ రెడ్డి,బుర్ర నారాయణ,రంగయ్య, జగ్గాని కనకయ్య, శంకరయ్య,బుర్ర గంగయ్య,రామస్వామి,దామోదర్ రెడ్డి, దిలీప్ రెడ్డి,బుసా సాయి,రాము, సుదర్శన్,బుర్ర హరీష్,అధికారులు పాల్గొన్నారు.

# వివేక మృతిపై మిస్టరీ వీడేనా అనుమానాలు ఎన్నో?

### గురుకుల హాస్టల్ తనిఖీ చేసి విచారణ చేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

### విచారణ అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీవిజయ్ భార్గవ్ నియామకం



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 14 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ పాఠశాలల్లో ఈ నెల ఏడో తేదీన మరణించిన ఎనిమిదో తరగతి చదువుతున్న సానాదుల వివేక్ మృతిపై జాతీయ మాల మహానాడు నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈరోజు పాఠశాల సందర్శించి విద్యార్థి మృతి పై కారణాలను విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు విద్యార్థి మృతి చాలా బాధాకరమని వారి తల్లిదండ్రులకు తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు అంతేకాకుండా పోలీస్ వారిని అడిగి విచారణ జరుగుతుందా అని తెలుసుకున్నారు పోస్టుమార్టం వివరాలు మరియు విచారణ చేసి దోషులను గుర్తించి నిందితులకు శిక్ష పడే వరకు విచారణ ఆగేది లేదనితెలియజేశారు అయితే జిల్లాల గడ్డలోని గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల పొంతలను సమాధానం చెప్పడంతో మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి అని తల్లిదండ్రులు చెబుతున్నారని తెలుస్తుంది అయితే పాఠశాలలో గత కొద్ది రోజులుగా ఇలాంటి సంఘటన జరుగుతున్న కూడా పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు అయితే గత కొద్ది రోజుల కింద దసరా సెలవులు ఇచ్చేముందురోజు ఇద్దరు విద్యార్థులు కొట్టుకోవడంతో ఒక విద్యార్థి తల పగిలి కుట్లు కూడా పడడం జరిగిందని ఇవన్నీ విషయాలను ఉపాధ్యాయులు దాచి పెట్టడంతో పాటు తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు అయితే రాత్రి సమయాల్లో వెనుక గోడ నుంచి బయటకు వెళ్లి చెడు అలవాట్లకు బానిసవుతున్నారని తల్లిదండ్రులు చెప్పిన పాఠశాల సిబ్బంది పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు మరి ఇదంతా జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు వివేక్ మరణం జరిగి దాదాపు 8 రోజులు కావస్తున్నా విచారణ ఇంకా ఎందుకు ముందుకు సాగడం లేదని తల్లిదండ్రులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు ఈ సంఘటన సంబంధించి విచారణ అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీఅధికారివిజయ్ భార్గవ్ నియామకం అయ్యారని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య తెలిపారు విచారణ ముందుకు సాగుతుందని విచారణను వేగవంతం చేయాలని ఏసిపి సదానందం కలెక్టర్ ను ఆదేశించానని విచారణలో లో అన్ని విషయాలు తెలుస్తాయని తెలియజేశారు అంతేకాకుండా హాస్టల్లో పూర్తిగా తిరిగి భోజనం ను పరిశీలించి మరియు ఆశలు యొక్క సౌకర్యాలపై పరిశీలన చేశారు వివేక్ మృతిపై ముందు నుంచి పోరాటం చేస్తున్న జాతీయ మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ వివేక్ మృతి అనుమానాస్పదంగా ఉందని దీనిపై బలమైన విచారణ జరగాలని దోషులను శిక్షించాలని కోరారు పాఠశాలలో సంఘటన జరిగిన రోజు సీసీ కెమెరాలు ఎందుకు పనిచేయడం లేదని సంఘటన జరుగుతున్న కూడా ఆ సమయంలో ఉపాధ్యాయుడు ఏం చేస్తున్నాడు పిల్లలను చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయునికి లేదా అని మాల మహానాడు జాతీయ నాయకులు అడగడం జరిగింది. ఇక్కడ కచ్చితంగా టీచర్ల నిర్లక్ష్యం ఉందని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు ఇంకా జరిగినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని కనీసం పాఠశాల ఉపాధ్యాయులపై ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం లేదని తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని తెలిపారు జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ ఎలుక దేవయ్య నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిషోర్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు మీడియా సెల్ ఇంచార్జ్ జాల శ్రీనివాస్ అక్కన్నపేటమండలం నాయకులు గిరిమల్ల గిరి ప్రసాద్ మాసం కొమురయ్య సుంకే రమేష్ గుమ్మడి సాయిరాం సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ చాలా కీలకమైనది.. విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో( వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థి దశ చాలా కీలకమైనదని,విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా లో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ , అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గంజాయి దృష్టి పెట్టాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, డ్రగ్స్ఇన్స్పెక్టర్, వైద్య, విద్యా, అటవీ, ఆర్టీసీ, సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లా లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.గంజాయి మీద దృష్టి పెట్టి,యువతను, విద్యార్థులను గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు., యువతకు వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించాలని, ఎక్కువగా కళాశాలలు ఉన్న చోట నష్టాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అన్నారు. గంజాయి చాలా ప్రమాదకరమైనదని భవిష్యత్తును అంధకారంలోకి తీసుకువెళ్తుందనే విషయాలను యువతకు తెలియజేయాలన్నా రు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాల నుండి గంజాయి పదార్థాలు రాకుండా అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచి పటిష్ఠ చర్యలు చేపట్టాలని, జిల్లాలో గంజాయి పంట సాగును గుర్తించాలన్నారు. రవాణా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి మూలాలతో సహా గంజాయి రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్,డిగ్రీ, ఇంజనీరింగ్, ఐటిఐ,పాలిటెక్నికల్, ఫార్మసీ కళాశాలల్లో , విద్యార్థులకు అవసరమైతే భవిష్యత్తును నాశనం చేసే గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై కన్నేసి ఉంచాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకుండా తమ పిల్లలను చూసుకోవాలన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ. సెప్టెంబర్ నెల మాసం లో రెండు గంజాయి కేసులను గుర్తించడం జరిగిందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఉంచామని తెలిపారు. జిల్లా లోని కళాశాలల్లో,గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణుమూర్తి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## పర్యావరణ సహిత ప్రయోగ విధానాలపై జాతీయ సింపోజియంలో విస్తృత చర్చలు

నాచారం (వాయిస్ టుడే): సిఎస్ఐఆర్-ఐఐసిటీలో సస్టైనబుల్ ఆర్గానిక్ సింథసిస్ కెమికల్ బయాలజీ -2025 రెండు రోజుల జాతీయ సింపోజియం సోమవారం ప్రారంభమైంది. ఐఐసిటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సింపోజియం ప్రారంభ సదస్సులో ప్రముఖ పారిశ్రామిక వేత్త భీమారావు, ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రముఖ సైంటిస్టు ప్రొ చంద్రశేఖరన్, ప్రొఫెసర్ గణేష్ పాండే, డా జెఎస్ యాదవ్, సదస్సు కన్వీనర్ డా. చాడ రాజిరెడ్డి, భారతదేశంతో పాటు అమెరికా, జర్మనీ, సింగపూర్, ఫ్రాన్స్ నుంచి వక్తలు హాజరైనారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇటీవల రసాయన శాస్త్రాల్లో స్థిరత్వంపై ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానాలపై వినూత్న వ్యూహాలను రూపొందించడానికి ఈ జాతీయ సింపోజియం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రసాయన జీవశాస్త్రంలో స్థిరమైన విధానాలపై దృష్టిసారిస్తూ గ్రీన్ కెమిస్ట్రీకి అందరూ కృషి చేయాలన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రయోగాల్లో రసాయన ఉత్పత్తులలో ప్రకృతిని పాడు చేయకుండా చేసే విధానాలపై ఈ వేదిక ద్వారా వక్తలు చర్చించారు. ప్రయోగాల్లో ఉపయోగించే ముడి పదార్థాలను వ్యర్థాలను కన్వర్షన్గా ఉండేలా యువ శాస్త్రవేత్తలు దృష్టిసారించాలన్నారు. స్థిరత్వ సూత్రాలకు అనుగుణంగా కొత్త అణువులు,పదార్థాలు, ఔషధాల ఆవిష్కరణకు ఈ సదస్సు కీలకంగా మారనుందనీ సదస్సు కన్వీనర్ ఐఐసిటీ చీఫ్ సైంటిస్టు చాడ రాజిరెడ్డి పేర్కొన్నారు. 120 మంది పరిశోధక విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన చేశారు. యువ శాస్త్రవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, పరిశోధక విద్యార్థులు దాదాపు 500 మంది పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలకు ఊరట

**20 విడుతల్లో 1129 మందికి రూ.2.93 కోట్ల సాయం**

**చెక్కులు పంపిణీ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి**

తిమ్మాపూర్,అక్టోబర్ 13(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ పేద,మధ్య తరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయ కార్యాలయంలో 71 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం ప్రైవేటు దవాఖాన్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు.గతంలో మాదిరి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని చెప్పారు. ఇల్లంతకుంట మండలంలో ఇప్పటి వరకు 20 విడుతల్లో 1129 మందికి 2,93,00,500 రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేశామన్నారు.కాగా 20వ విడుతలో 71 మందికి 18,16,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై శశికళ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్,పార్టీ నాయకులు పసుల వెంకటి,అంతగిరి, రాజేశం, వీరేశం, రజనీకాంత్, కె.రాంప్రసాద్,వెంకటరెడ్డి,తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు,గొడుగు హరికుమార్, సంజీవ్,కె.మల్లేశం పాల్గొన్నారు.



## రోడ్డున పడ్డ 26 వేల మంది ఎస్సీ, ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులు

**220 కోట్ల బకాయిలను రెండేళ్ల నుండి చెల్లించని రాష్ట్ర ప్రభుత్వం**

**పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు**

కరీంనగర్,అక్టోబర్ 13(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి 220 కోట్ల రూపాయలను విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బీమా సాహెబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కా%శీ%పెల్లి అరవింద్,గజ్జెల శ్రీకాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించే దుకు గత 25 సంవత్సరాల క్రితం బెస్ట్ అవైలబుట్ స్కీంను ప్రవేశపెట్టారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 220 కోట్ల రూపాయలను ప్రైవేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు.దళిత గిరిజన విద్యార్థి సంఘాలు గత ఏడాది కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కాలయాపన చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోవడంతో ఈ పథకంలోని విద్యార్థులకు విద్యతో పాటు భోజనం,వసతి కల్పించలేకపోతున్నామని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్టోబర్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించక పోవడంతో పాఠశాలల బయటే పిల్లలు వారి తల్లిదండ్రులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది దళిత, గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడ్డా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత,గిరిజన శాసనసభ్యులు తక్షణం స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విడుదల చేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కునుసోత్ శ్రీనివాస్ నాయక్,రాము నాయక్,ఎస్ఎఫ్ఐ నాయకులు సన్నిహిత్ పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే సేవా దృక్పథం అలవర్చుకోవాలి

తొర్రూరు, అక్టోబర్ 13 వాయిస్ టుడే : విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు. మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్యాంపులో భాగంగా మూడవరోజు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా 50 మంది వాలంటీర్లు ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగస్వాములైన విద్యార్థులను డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్యాధికారి బి. నందనాదేవిలు అభినందించారు.

డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సేవా భావం పెంపొందించేందుకు, సమాజం పై అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ క్యాంపులు అభినందనీయమన్నారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలమని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, ప్రియాంక, శంకర్, మానస, అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవులు ఆశిస్తూ దరఖాస్తులు సమర్పించిన కాంగ్రెస్ నేతలు




కరీంనగర్,అక్టోబర్ 13(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఆశవహుల నుండి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు.ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శులు నాత శ్రీనివాస్,దొంతి గోపి లకు ఆశావహులు దరఖాస్తులను నేరుగా అందజేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తూ 32 మంది దరఖాస్తు చేసుకోగా, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ 22 మంది దరఖాస్తు చేసుకున్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు సమర్పించిన వారిలో వెలిచాల రాజేందర్ రావు,వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఆరేపల్లి మోహన్,పత్తి కృష్ణారెడ్డి,పులి ఆంజనేయులు గౌడ్,కర్ర సత్య ప్రసన్నా రెడ్డి,కాశి పాక రాజేష్,సత్తు మల్లేశం, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,ఆకారపు భాస్కర్ రెడ్డి,ఉట్కూరి నరేందర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,నెల్లి నరేష్ మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్, దాసరి భూమయ్య, తిప్పారపు సంపత్,మహమ్మద్ ఖాలీముద్దీన్, మ్యాకల రవీందర్, సయ్యద్ జమాలుద్దీన్,మూల జైపాల్, మహమ్మద్ అబ్దుల్ సలాం,ఎస్.కె సిరాజ్ హుస్సేన్, శ్రీపురం నాగప్రసాద్, పడాల రాహుల్, దీకొండ శేఖర్,రుద్ర సంతోష్, ప్యాట రమేష్,గూడెపు సారంగపాణి, చర్ల పద్మ, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ దరఖాస్తు చేసిన వారిలో బానోతు శ్రావణి నాయక్ ముల్కల ప్రవీణ్ షబానా మహమ్మద్, కొరివి అరుణ్ కుమార్,మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్ సయ్యద్ ముజీబ్ హుస్సేన్ కంకణాల అనిల్ కుమార్ సర్దార్ ధన సింగ్ మహమ్మద్ అబ్దుల్ సలాం అస్తపురం రమేష్ ఎస్.కె సిరాజ్ హుస్సేన్ మహమ్మద్, జమాలుద్దీన్ అబ్దుల్ రెహమాన్ బోనాల శ్రీనివాస్ కొట్టే ప్రభాకర్ దీకొండ శేఖర్ గడ్డం శ్రీనివాస్ వీర దేవేందర్ పటేల్ వైద్యులు అంజన్ కుమార్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ ఉన్నారు.స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఏఐసిసి టిపిసిసి పరిశీలకులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శులు తెలిపారు.



## "ప్రజావాణి"కి 271దరఖాస్తులు

కరీంనగర్,అక్టోబర్ 13 (వాయిస్ టుడే):ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. 271 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు.పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబు పాల్గొన్నారు.



## క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

**హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం**

హనుమకొండ, వాయిస్ టుడే: కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ (ఉమెన్)%-%2025లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ,వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. జట్టు చూపిన సమన్వయం,క్రీడాస్ఫూర్తి,పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది. విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత మరియు సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ "మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం" అని అన్నారు. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## రూ. 15 లక్షల వ్యయంతో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**కటాక్షపూర్ కాజ్ వే నిర్మాణంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వరంగల్ ములుగు ప్రధాన రహదారిలో ఉన్న కటాక్షపూర్ కాజ్ వే నిర్మాణ పనులను 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కటాక్షపూర్ కాజ్ వే నిర్మాణానికి సంబంధించి సాగునీటి పారుదల,జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కటాక్షపూర్ చెరువులోకి వరద నీరు ఎక్కడి నుండి వస్తుందని.. కాజ్ వే నిర్మాణం చేపట్టడానికి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఉన్న అవకాశాలు,తదితర అంశాలపై సాగునీటిపారుదల,జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కటాక్షపూర్ చెరువులోకి ఎగువ ప్రాంతంలో ఉన్న మల్లంపల్లి వైపు నుంచి నీరు వచ్చి చేరుతుందని, దీంతో చెరువులో నీరు ఎక్కువగా ఉండి కిందకు ప్రవహిస్తుందని సాగునీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు సమాధానం ఇచ్చారు. కటాక్షపూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతిరోజు చర్యలు చేపడుతున్నట్లు జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పైనుండి వస్తున్న వరద నీరు కారణంగా రహదారి దెబ్బతింటుందని పేర్కొన్నారు. కాజ్ వే నిర్మాణానికి ఎన్ని రోజుల సమయం పడుతుందని ఈ సందర్భంగా ఇరు శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కటాక్షపూర్ వద్ద ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి ప్రవాహాన్ని మళ్లించడం ద్వారానే కాజ్ వే నిర్మాణ పనులు సాధ్యమవుతుందన్నారు. కాజ్ వే నిర్మాణం కోసం కటాక్షపూర్ చెరువు పై నుండి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎలా కట్టడి చేయవచ్చునో సాగునీటి పారుదల శాఖ అధికారులు సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. వీలైనంత తొందరగా కాజ్ వే నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,జాతీయ రహదారుల శాఖ డి.ఈ కిరణ్ కుమార్,ఏ.ఈ చేతన్,సాగునీటిపారుదల శాఖ డి.ఈ సునీత,ఏ.ఈ వేణుగోపాల్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెల్లని జీవోతో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

**గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిన్రు**

**బోనస్ పేరుతో రైతులకు వెయ్యి కోట్లు ఎగొట్టారు**

**రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది**

**కాంగ్రెస్ బాకీలపై ప్రజలు నిలదీయాలి**

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 13: గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు ఇచ్చి వాటికి అమలు చేయక ప్రజలకు అనేక విధాలుగా బాకీ పడ్డారని, ఈ బాకీలపై ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. సోమవారం బోయినిపల్లి మండల కేంద్రంలో, కాంగ్రెస్ బాకీ కార్డులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమవ్వడమే కాకుండా అధికారం చేపట్టిన 22 నెలల్లో రూ.లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేవలం వంద రోజుల్లో రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీతో పాటు ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని, పింఛన్లు రెట్టింపు చేస్తామని, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని, నిరుద్యోగులకు భృతి ఇస్తామని హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయకుం డా ప్రజలను పూర్తిగా వంచించారని ఆరోపించారు. అంతేకాకుండా గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు నేడు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు వీరిని నిలదీయాలని, బీఆర్ఎస్ అందజేసిన బాకీ కార్డులను చూపించి వాటిని వాటిని చెల్లిస్తేనే ఓట్లు వేస్తామని చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్, మాజీ జెడ్పిటిసి కొనుకటి లచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, కొనుకటి నాగయ్య,నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం రమేష్, కొంకటి శేఖర్, అక్కనపల్లి కరుణాకర్,బోయిని రాజు,బొజ్జ ప్రభాకర్, కన్నం సాగర్ ,తదితరులు ఉన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 14 అక్టోబరు 2025

# నాయకుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్ష ఎంపిక

**డీసీసీ ఎంపికలో నూతన ఒరవడికి ఏఐసీసీ శ్రీకారం**

**ప్రతిపక్షాల దుష్ప్రచారాలని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి**

**బాకీ కార్డులకు దోఖా కార్డులతో దీటైన రీతిలో ప్రజలకు అవగాహన కల్పించాలి**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




హనుమకొండ, వాయిస్ టుడే: ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రీయన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ) ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని వరంగల్,హనుమకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ నవజ్యోతి పట్నాయక్ తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాల అబ్జర్వర్ లుగా విచ్చేసిన దుర్గం భాస్కర్,మసూద్,రేణుక,కో-ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు,ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు. హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు మరియు కార్యకర్తల సూచనలు,అభిప్రాయాలు కీలకం అని పరిశీలకులు అన్నారు. నూతన జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకం విషయంలో రానున్న ఎన్నికలు బాధ్యత ఉంటుందని వారు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గుజరాత్ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అదే తరహాలో దేశ వ్యాప్తంగా డీసీసీ ఎంపిక ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి స్వేచ్ఛాయుత వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకంలో తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని అన్నారు.

అనంతరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. రానున్న గ్రామ,మండల,జిల్లా స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం క్షేత్ర స్థాయిలో కృషి అవసరమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాకి కార్డు పేరుతో ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతి కాంగ్రెస్ నాయకుడు దోఖా కార్డు పేరుతో సరైన సమాధానం ఇవ్వాలని 10 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 22 నెలల్లో ఏమి చేయనట్టు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్,%జు.ఎ% శ్రీనివాస్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,జక్కుల రవీందర్ యాదవ్,విజయశ్రీ రజాలీ,పోతుల శ్రీమాన్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,జిల్లా విభాగాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## బెస్ట్ అవైలబుల్ బకాయిలు విడుదల చేయాలి

తొర్రూరు, అక్టోబర్ 13 వాయిస్ టుడే : బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకునే విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ నాయకులు సోమవారం పాఠశాల ముందు ధర్నా చేసి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పథకం కింద చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యాలు ముందుకు రావడం లేదని, ఏడాదికి డే స్కాలర్ కు రూ.28 వేలు, రెసిడెన్షియల్ కింద రూ.42 వేలచొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కార్పొరేట్ విద్యాసంస్థలు భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావడం లేదన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని దళిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూత అందించకపోతే చదువు మధ్యలోనే ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల బకాయిల చెల్లించి ఎస్సీ విద్యార్థుల విద్య సజావుగా సాగేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలను చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో బెస్ట్ అవైలబుల్ పేరెంట్స్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు మహంకాళి సాయి మల్లు, డివిజన్ ప్రధాన కార్యదర్శి హెచ్.మహేందర్, కోశాధికారి శివార్ల నగేష్ బాబు, పెద్ద వంగర మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నరసింహుల పేట మాజీ జెడ్పిటిసి ధర్మారపు వేణు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు హెచ్ యాకయ్య, తల్లిదండ్రులు ఆంజనేయులు, వేర్పుల ఐలయ్య, అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అమీర్, ఆడెపు కిషోర్,రవి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం

**సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్**

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 13 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరు బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్య దేవరాజ్, గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, చేనేత సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల సాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిమల్ల భాను, అకేని సతీష్, గడ్డం కిరణ్,శ్రీరాముల వెంకటేశం, నేరెళ్ల శ్రీకాంత్, సలీమ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క నర్సయ్య, దుబలా వెంకటేష్, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్లాగ్ డే" సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**



వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీఅక్టోబర్ 13: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి సూచించారు.



## శ్రీదేవిరెడ్డి ఆధ్వర్యంలో సేవా తరుణికి సెకండ్ అవార్డు

తొర్రూరు, అక్టోబర్ 13 వాయిస్ టుడే : సేవా తరుణి ప్రెసిడెంట్ లయన్ శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి కి డిస్టిక్ సెకండ్ బెస్ట్ క్లబ్ అవార్డు లభించింది. తాజాగా వరంగల్ నాని గార్డెన్స్ లో జరిగిన 2025-26 సంవత్సరానికి జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ఆధ్వర్యంలో జరిగిన ఫస్ట్ క్వాటర్ అవార్డ్స్ అండ్ మిషన్ 1.5 లో జిల్లాలో 77 క్లబ్బులు పోటీ పడగా ఆల్ గ్లోబల్ కాజెస్ పూర్తిచేసిన క్లబ్ గా తొర్రూరు సేవా తరుణి కి సెకండ్ బెస్ట్ క్లబ్ అవార్డు వచ్చింది.ఎల్సిఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ దీపక్ బట్టా చార్య చేతుల మీదుగా క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి రెడ్డి, సెక్రటరీ పద్మావతి, జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద,డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, లయన్ వజినపల్లి శైలజ,లయన్ ఉమా రెడ్డిలు అవార్డును స్వీకరించారు. అనంతరం శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 340 సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.రాబోయే రోజులో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ అవార్డు రావడానికి సహకరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య ఐపిడి జి,ఎఫ్ విడి జి,ఎస్ వి డిజి,, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్, గ్యాట్ లీడర్స్, ఆర్ సి, జెర్సీలు పాల్గొన్నారు.




## తొర్రూరు లయన్స్ క్లబ్‌కు టాప్ ఫర్ఫార్మెన్స్ అవార్డు

**జిల్లా ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు**

తొర్రూరు, అక్టోబర్ 13 వాయిస్ టుడే: సేవా కార్యక్రమాల నిర్వహణలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొర్రూరు లయన్స్ క్లబ్ మేటి క్లబ్ గా నిలిచింది. ఉమ్మడి జిల్లాలోని 77 క్లబ్ లలో ఉత్తమ పనితీరు కనబరిచిన క్లబ్ గా తొర్రూరు లయన్స్ క్లబ్ నిలిచింది.తాజాగా హనుమకొండలో లయన్స్ క్లబ్ త్రైమాసిక పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తొర్రూరు లయన్స్ క్లబ్ ఫస్ట్ బెస్ట్ టాప్ ఫర్ఫార్మెన్స్ పురస్కారం అందుకుంది. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్ణం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మూడు మాసాల్లో 300 పైచిలుకు సేవలు అందించినందుకు గాను తొర్రూరు క్లబ్ కు ఈ పురస్కారం దక్కింది.

ఎల్సీఐఎఫ్ ఏరియా ప్రతినిధి దీపక్ భట్టాచార్య,జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఉప గవర్నర్లు నరహరి సుధాకర్ రెడ్డి,పుట్ట హరికిషన్ రెడ్డి, మాజీ గవర్నర్లు కుందూరు రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు ల సమక్షంలో డాక్టర్ రామ నర్సయ్య పురస్కారాన్ని అందుకున్నారు. సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, అవసరార్థులకు సేవలు అందించడంలో క్లబ్ ఎప్పుడూ ముందు ఉంటుందని జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య తెలిపారు.డాక్టర్ రామ నర్సయ్య ఉత్తమ నాయకునిగా వ్యవహరిస్తూ తొర్రూరు లయన్స్ క్లబ్ ను ఉత్తమంగా నిలిపారని, సేవల వేగం పెంచారని కొనియాడారు. పిజిడి, ఆర్ సి,జెడ్ సిలు డాక్టర్ రామ నర్సయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్,జిల్లా ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న,డాక్టర్ శారద,రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్,ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు వేణుగోపాల్, క్లబ్ సెక్రటరీ మూడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, క్లబ్ ఫాస్ట్ సెక్రెటరీ తమ్మీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరా వరకు నీళ్లు అందించడమే ప్రధాన లక్ష్యం

**ఇరిగేషన్ వ్యవస్థ బలోపేతం అయితేనే రైతు బలపడతాడు**

**నీటి సరఫరా అంతరాయం కలగకుండా అధికారులు పని చేయాలి**

**వడ్లకొండ గ్రామ చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు..**

**చెరువులు, కుంటలు కబ్జా చేసి అడ్డంకులు సృష్టిస్తే చట్టరీత్యా చర్యలు**

**ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరా చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించడమే ప్రధాన లక్ష్యం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత కే.ఆర్ నాగరాజు తెలిపారు. సోమవారం హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సాగునీటి వనరుల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, మరియు సేద్యానికి అవసరమైన నీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచిస్తూ, ప్రతి చెరువు, కుంట, వాగు పటమును సక్రమంగా అప్‌డేట్ చేసి రాబోయే వర్షాకాలానికి ముందే మరమ్మతు పనులు పూర్తి చేయాలని అన్నారు.

"ఇరిగేషన్ వ్యవస్థ బలోపేతం అయితేనే రైతు బలపడతాడు కాబట్టి ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని" సూచించారు. చివరగా ప్రజల భాగస్వామ్యంతో నీటి వనరులను కాపాడి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. చెరువులు, వాగులు, కాలువలు వ్యవసాయానికి ప్రాణాధారాలు కాబట్టి అవి సక్రమంగా సంరక్షించబడితేనే రైతు సుఖంగా ఉంటాడని, ప్రతీ చెరువును శిఖం భూముల వరకు సర్వే చేయించి ఎటువంటి అక్రమ ఆక్రమణలు ఉండకుండా చూడాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. వర్షాకాలం కారణంగా ఎక్కడైనా గేట్లు దెబ్బతిన్నా, కాలువలు తెగిపోయినా తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు నీటి సరఫరా అంతరాయం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ప్రదేశిక పర్యటనలు నిర్వహించి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఆదేశించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వడ్లకొండ గ్రామ చెరువు కట్టను బలోపేతం చేయుటకు మరియు కేబుల్ బ్రిడ్జి నిర్మాణం అవసరమని స్థానిక ప్రజలు సూచించడంతో ఎమ్మెల్యే సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి, వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రత్యేకంగా %ఱ-8, ఱ-%9 కెనాల్ కింద ఉన్న గ్రామాలకు నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పూడిక తీయుట పనులను వేగవంతం చేసి రైతుల చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎవరికైనా చెరువులు, కుంటలు లేదా కెనాళ్లపై కబ్జా చేసి అడ్డంకులు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. అధికారులు ఇలాంటి అక్రమాలపై నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఈఈ, డిఇలు, ఏఈలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## హుస్నాబాద్‌లో బూర్జు వద్ద నిర్మించిన రైతు బజార్ ప్రారంభోత్సవం

### రైతు బజార్ ప్రారంభించిన సిద్దిపేట జిల్లా గ్రంధాల చైర్మన్ కేడం లింగమూర్తి

హుస్నాబాద్ పట్టణంలో శివాజీ నగర్ లో వద్ద మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో నూతన రైతు బజార్ ను సోమవారం కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఘనంగా ప్రారంభించారు. నేటి నుంచి వ్యాపారస్తులకు ఈ రైతు బజార్ అందుబాటులోకి రావడంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు రైతు బజార్ లోని స్టాళ్లను సందర్శించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి మాట్లాడుతూ రైతుల కష్టానికి సరైన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మూడుకోట్ల వ్యయంతో నిర్మించిన ఈ రైతు బజార్ రైతులు ఆదాయాన్ని పెంచడమే కాకుండా వినియోగదారులకు కూడా నాణ్యమైన పంట ఉత్పత్తులు అందిస్తుందని అన్నారు వ్యాపారస్తులు రైతు బజార్లోనే అమ్మకాలు కొనుగోలు జరపాలని సూచించారు పట్టణ ప్రజలు రైతు బజార్ను వినియోగించుకోవాలని కోరారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఇకపై మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముకునే అవకాశం లభిస్తుందని ఈ బజార్ ద్వారా రైతులకు నాణ్యమైన ధరలు లభిస్తాయని చెప్పారు మరియు సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ చల్లని నీడ సదుపాయాలు మహిళ విక్రతలకు ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేసినట్టుగా తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్ బూరుగు కృష్ణస్వామి మరియు మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాజీ కౌన్సిలర్లు బొల్లి శీను సది మార్కెట్ డైరెక్టర్ బిక్య నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## "సీఎం గిరి వికాసం పథకం" క్షేత్రస్థాయిలో అమ్ములకు నోచుకోవడం లేదు.

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 13: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్, ప్రజావాణి లో లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. మూడు సంవత్సరాల నుంచి గిరిజన సంక్షేమ శాఖకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. సీఎం గిరి వికాసం పథకం లోని లబ్ధిదారులకు ఇంతవరకు నిధులు మంజూరు కాలేదు. లబ్ధిదారులు బోర్లు వేసుకొని ఇప్పుడు నిధుల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాము. ప్రజా ప్రభుత్వంలో పోడు రైతుల సంక్షేమం కోసం ఇందిరా సోలార్ గిరి జల వికాసం అనే పథకం ప్రారంభించారు. కానీ ఇప్పటికీ ఆరు నెలలు గడుస్తున్న అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేరులు మారుస్తున్నారు. కానీ ప్రజలకు మేలు చేయడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం 2021 సంవత్సరం నుండి బకాయలు విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు నారా హరి, మహేంద్ర, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గిరిజనులకు వెంటనే ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలి

### సిపిఎం, రైతు సంఘం డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 13: లక్ష్మీదేవి పల్లి మండలం ఉమ్మడి రేగళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని హరియా తండా, దుదియా తండా, పెద్ద తండా, ఈ మూడు గ్రామపంచాయతీలకు సంబంధించిన అర్హులైన గిరిజనులకు వెంటనే పోడు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వాంకుడోత్ కొబాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈరోజు సోమవారం స్థానిక భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కోబల్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి పోడు భూములకు పట్టాలు మంజురయి, స్థానిక ఆర్డిఓ ఆధీనంలో ఉండి ఉన్నటువంటి హక్కు పత్రాలను తక్షణం రైతులకు అందించాలని, ఎటువంటి అభ్యంతరాలు లేని ఈ భూములకు సంబంధించిన పట్టాలను కావాలని అధికారులు జాప్యం చేస్తూ రైతులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా, ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు బ్యాంకు రుణాలు, రైతు బీమా, రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలను కూడా నోచుకోని దయనీస్థితిలో ఈ మూడు పంచాయతీల గిరిజనులు ఉన్నారు. కాబట్టి వెంటనే ఐటిడిఏ పిఓ జోక్యం చేసుకొని గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గిరిజన రైతులను సమీకరించి ఆమరణ నిరాహార దీక్ష కు పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గృహిణి అదృశ్యం



వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 13 మేడిపల్లి : మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఖిల్లా వరంగల్ వాస్తవ్యుడైన గోగు దామోదర్, గత ఐదు సంవత్సరాలు కిందట తన భార్య పిల్లలతో బోడుప్పల్ బొల్లిగూడెం లో నివసిస్తున్నాడు. గత రెండు నెలల నుండి తన భార్య అయిన గోగు రవళిక వయసు 32 సంవత్సరాలు వృత్తి గృహిణి తరచుగా ఫోన్లో మాట్లాడుతుందనే విషయంపై తరుచుగా భార్యాభర్తలు ఇద్దరికీ గొడవలు జరుగుతుండేవి. తేదీ 01.10.2025 నాడు ఇదే విషయంపై గొడవ పడగా మరుసటి రోజు ఉదయం రవళిక ఇంట్లో నుండి చెప్పా పెట్టకుండా వెళ్లిపోయింది. ఇదే విషయం దామోదర్‌కు తన కూతురు ఫోన్ చేసి చెప్పడంతో దామోదర్ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఏమైనా సమాచారం తెలిసినచో మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కి తెలుపగలరని సీఐ, ఆర్. గోవింద రెడ్డి తెలిపారు.

# జడ్చర్ల అభివృద్ధికి అదనపు 70 కోట్లు నిధులను కేటాయిస్తా: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి




వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 13: జడ్చర్ల పట్టణంలో వరద నీటి కష్టాలను శాశ్వితంగా తొలగించడానికి అవసరమైన అదనపు నిధులను తీసుకువస్తానని, జడ్చర్ల పట్టణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. వరద నీటి కాల్వల నిర్మాణం కోసం ఇది వరకే మంజూరైన రూ.14 కోట్లు కాకుండా, ప్రస్తుతం రోడ్లు, డ్రైన్ల కోసం రూ.12.5 కోట్లు కూడా మంజూరయ్యాయని, ఇవి కాకుండా మరో రూ.70 కోట్లు జడ్చర్ల అభివృద్ధి కోసం తీసుకురావడానికి కృషి చేస్తున్నానని వెల్లడించారు. జడ్చర్ల, బాదేపల్లి, కావేరమ్మపేట ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు.

జడ్చర్లలో రూ.14 కోట్లతో చేపడుతున్న వరద కాల్వల (స్టామ్ వాటర్ డ్రైన్స్) నిర్మాణానికి అనిరుధ్ రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. జడ్చర్ల పట్టణంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ముంపునకు గురవుతున్న ప్రాంతాలకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగానే ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియా ప్రతినిధులనుద్దేశించి మాట్లాడారు. పట్టణంలో వరద నీటి కష్టాలను పూర్తిగా తొలగించడానికి, వాన నీళ్లు రోడ్లపై నిలుకుండా చేయడానికి వరద కాల్వల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పట్టణ ప్రగతి లో భాగంగా ప్రస్తుతం మంజూరైన రూ.12.5 కోట్ల నిధులలో రూ.5 కోట్లను జడ్చర్ల పాత బజారు ప్రాంతానికే కేటాయించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కావేరమ్మపేట కూడా తమ సొంత గ్రామమే అని ఆ ప్రాంతాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్లు కూడా తమ ప్రాంతాలకే నిధులన్నీ ఇవ్వాలని పట్టుబట్టకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోనేటి పుష్పలత, కమీషనర్ లక్ష్మారెడ్డి, ఇతర కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పదవి కోసం సొంత తమ్ముని చంపారు.. రేపు రాజకీయాల్లో నన్ను కూడా చంపుతారేమో...??

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాట్ వాక్యాలు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ( ప్రతినిధి) జడ్చర్ల అక్టోబర్ 13: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని ఇందుకు అంతా సిద్ధం అయిందని జరుగుతున్న ప్రచారంపై అనిరుధ్ రెడ్డి స్పందించారు. ఇక్కడ ఇప్పటి వరకు ఫ్యాక్షన్ రాజకీయాలు లేవన్నారు. సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడిని హత్య చేశారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే పదవి కోసం నన్ను కూడా చంపొచ్చని హాట్ హాట్ గా కామెంట్స్ చేశారు. ఇలాంటి వారి కోసం జెడ్ కేటగిరి సెక్యూరిటీ అడగాలా? అని ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు మేము ఓడిపోవాలని ప్రయత్నం చేసిన వారిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవాలంటే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలెవరూ ఒప్పుకునే పరిస్థితి లేదన్నారు. వారికి గేటు వద్దకు వెళ్తే కనీసం అపాయింట్ మెంట్ కూడా దొరకదని కావాలనే ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీకి ద్రోహం చేసిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ క్లారిటీతో ఉన్నారన్నారు. కాగా ఎర్ర శేఖర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్?ను వీడి బీఆర్ఎస్?లో చేరారు. పాటికి మోసం చేసిన వ్యక్తులను కాంగ్రెస్ పార్టీలో మళ్లీ ఎలా చేర్చుకుంటారని పేర్కొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



మక్తల్ అక్టోబర్ 13 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ప్లే గ్రౌండ్ స్కూల్) లో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చేతుల పరిశు భ్రత పై అవగాహన కల్పించడంతో పాటు అదే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్లు మంజుల, విజయలక్ష్మి, ఎస్.మంజుల, వెంకటమ్మ, చంద్రకళ, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## బోడుప్పల్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

### మున్సిపల్ కమీషనర్ ఎ. శైలజా

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 13 మేడిపల్లి : బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు పలు చెత్త వేయు ప్రాంతలను గుర్తించి తక్షణమే చెత్తను శుభ్రం చేయలని పారిశుధ్య అధికారులను మరియు సిబ్బంది ని ఆదేశించడం, ఇందుకు గాను "ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం " (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ) నిర్వహించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఇట్టి ఆదేశములతో సోమవారం బోడుప్పల్ డివిజన్ 7 యందు శివాలయం రోడ్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం లో భాగంగా చెత్త ను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ ఎ. శైలజా మాట్లాడుతూ, ఎవరైనా బహిరంగ ప్రదేశములలో చెత్త వేసినచో భారీ జరిమానా తో పాటు క్రిమినల్ చర్యలు మున్సిపల్ చట్టాము ను అనుసరించి విధించ పడుతయని హెచ్చరించారు. కావున అందరు చెత్త ను స్వచ్ఛ వాహనములకు అందచేసి స్వచ్ఛ బోడుప్పల్ కోరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, సంగీత, పారి శుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కే.కే ఓసీపీని సందర్శించిన సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

మందమర్రి అక్టోబర్ 13 (వాయిస్ టుడే): మందమర్రి ఏరియాలోని కే.కే ఓసిపిని సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఏరియా జనరల్ ఎన్.రాధాకృష్ణ తో కలిసి కే.కే ఓసీపీని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ స్థితిగతులపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిఓబి ప్లాంట్,వ్యూ పాయింట్ ను సందర్శించి, మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం కేకే ఓసిపి కన్వేయర్ ఆపరేటర్ దొమ్మటి రవీందర్ కుమారుడు ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ సూపర్డెంట్ (గ్రూప్ -1) పోస్ట్ కు ఎంపికైన సందర్భంగా ఆయనను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వెంకట వంశీధర్, మేనేజర్ కె.రామరాజు పాల్గొన్నారు.

# మహాసభలను విజయవంతం చేయండి!

**నవంబర్,28, 29, 30 తేదీలలో సూర్యపేటలో కల్లుగీత కార్మిక సంఘం**

**4 వ రాష్ట్ర మహాసభలు.**

**110 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు.**

**గీత కార్మికుల హక్కులకై ఉద్యమాలను ఉదృతం చేస్తాం.**

**మేకపోతుల వెంకటరమణ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



సూర్యాపేట ,అక్టోబర్ 13( వాయిస్ టుడే ప్రతినిధి): కల్లుగీత కార్మిక సంఘం 4 వ రాష్ట్ర మహాసభలు పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రకటించారు.

మొదటిరోజు వేలాదిమంది గీత కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ ,2 రోజులు ప్రతినిధుల సభ నిర్వహిస్తామని దీనికి రాష్ట్ర వ్యాప్తంగా హాజరవుతారని వీటిని జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈరోజు అంతటి విజయ్ ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్ అధ్యక్షతన జరిగే జరిగిన సన్నాహక సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వయం పోషకంగా బతుకుతున్న లక్షలాదిమంది గీత కార్మికుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రణాళిక రూపొందించలేదని రమణ ఆవేదన వ్యక్తం చేశారు. కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలని అన్నారు. వృత్తిలో ఉపాధి మెరుగుపడాలంటే చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని అందుకు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వీటి అమలుకు బలమైన ఉద్యమాలు నిర్మించేందుకు మహాసభలో రూపకల్పన చేస్తామన్నారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని అన్నారు. ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా 12 కోట్ల 60 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర మహాసభలలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి ఆర్థిక, సామాజిక, సంస్కృతిక రంగాలలో అభివృద్ధి సాధించేందుకు తగిన ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య, గౌని వెంకన్న, బాల్నే వెంకట మల్లయ్య కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండం కరుణాకర్, యమ గాని వెంకన్న, అబ్బ గాని బిక్ష%శీ% ,తుమ్మల సైదయ్య, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ బోడపట్ల జయమ్మ, బత్తుల జనార్ధన్ జేరిపోతుల కృష్ణ నోముల వెంకన్న బట్టి పల్లి నాగమల్లయ్య బుర్ర యల్ల గౌడ్, పొడిసేటి సైదులు, ఆకుల రమేష్, అనంతల చంద్రయ్య, కుక్కడపు రామకృష్ణ, మండవ సైదులు, దోనేటి పిచ్చయ్య, బెల్లంకొండ ఇస్తారి, కాసాని వీరస్వామి, గుండగాని శ్రీనివాస్, నకరికంటి శ్రీను, కప్పల సత్యనారాయణ, మద్దెల నరసయ్య మొగుళ్ళ మహేష్ రాచకొండ నాగరాజు మహిళా సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ రాజేష్ రాపర్తి శ్రీనివాస్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 25న హుజూర్ నగర్‌లో పెద్ద ఎత్తున జాబ్ మేళా

**యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర ఐటీ , ఎలక్ట్రానిక్స్ , ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



హుజూర్ నగర్ అక్టోబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి) : సమాజంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువత ఉన్నత చదువులు చదువుకొని ఎలాంటి ఉద్యోగం లభించక నిరుద్యోగంతో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, అందుకే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఈనెల 25న హుజూర్నగర్ పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన హుజూర్ నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఈ నెల 25 న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.,సింగరేణి కంపెనీ,పరిశ్రమల శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా లో ఐటి,సేవా,నిర్మాణ, వాణిజ్య, ఫార్మారంగలకు చెందిన 150 కంపెనీ లు హాజరుకానుండగా ,సుమారు 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.,2018 నుండి పది,ఇంటర్, డిగ్రీ,ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించిన వారు ,అలాగే 2026 లో ఉత్తీర్ణత సాధించబోయే వారికి ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హత ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొవాలని మంత్రి కోరారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరై వారికి కావలసిన ఉద్యోగులను ఎంపిక చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా కు హాజరయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని,అలాగే స్థానికులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని మంత్రి నిర్వాహకులకు సూచించారు. డీట్ (డి ఈ ఈ టి - డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ప్రతినిధి వంశీ మాట్లాడుతూ మంగళ వారం జాబ్ మేళా పోస్టర్ ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా ఆవిష్కరించి క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తామని, అభ్యర్థులకు ముందుగానే ఏ కంపెనీకి అర్హత ఉందో తెలిపే విధంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని, 3 నుంచి 5 కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యేవిధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అభ్యర్థులు కనీస వివరాలతో కూడిన రేజ్యూమ్ లను 5 జిరాక్స్ కాఫిలను తీసుకొని జబ్ మేళా కు రావాలని, ఒరిజినల్ సర్టిఫికెట్స్ అవసరం లేదని స్పష్టం చేశారు ,అంతకుముందు పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ ను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ సమీక్షా సమావేశానికి హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, సింగరేణి కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, చందర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శంకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,అధికారులు తదితరులు హాజరయ్యారు.

## ఐపీఎస్ పాఠశాల విద్యార్థినికి చదరంగం పోటీలలో ప్రతిభ



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-13 వాయిస్ టుడే : పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ పోటీలలో ఐపిఎస్ పాఠశాల విద్యార్థిని మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ పోటీలు శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థిని పద్నాలుగు సంవత్సరాల బాలికల విభాగంలో ఏ.అన్విత బ్రాంజ్ మెడల్ సాధించి ఉమ్మడి జిల్లాకు ఎంపికయ్యారు. ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత,పట్టుదల,జ్ఞాపక శక్తి పెరుగుతుందని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ సతీష్ మమత పాల్గొన్నారు..



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

హుజూర్ నగర్ అక్టోబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండలం అనుముల గూడెం గ్రామానికి చెందిన షేక్. సైదులు(34) ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి లక్కవరం గ్రామంలో, 7 వ తరగతి వరకు కలిసి చదివిన చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి తమ తోటి స్నేహితుడు ఎస్.కె సైదులు కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించాలని స్నేహితులు అందరూ కలిసి 30,000/- వేల ఆర్థిక సాయం సైదులు భార్యకు అందజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో యుపిఎస్ లక్కవరం 7 వ తరగతి బ్యాచ్ మరియు ఫ్రెండ్స్ చామకూరి.నరసింహారావు, డి.ఉపేందర్, ఎన్.నాగేశ్వరరావు, కే రమేష్ పి మధు ,బి.గోపయ్య, ఎస్.కె.అబ్దుల్,రహీం, ఎస్.కె బాల సైదులు ఎం గురవయ్య, ఎం నాగరాజు లు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

## వీధి వ్యాపారులకు మళ్లీ రుణసాయం



ఖమ్మం: లోక్ కల్యాణ్ మేళాల ద్వారా వీధి వ్యాపారులకు మళ్లీ రుణాలు ఇచ్చేందుకు కేంద్రం అనుమతించింది. ఈనేపథ్యంలో ఇప్పటికే కార్డులు పొందినవారు రుణాలు పొందేందుకు ఆన్‌లైన్ ప్రక్రియ జోరందుకుంది. జిల్లాలోని నగరపాలిక/పురపాలిక కార్యాలయాలు పది రోజులుగా వీధి వ్యాపారులతో కళకళలాడుతున్నాయి. ఇప్పటివరకు పలువురు వీధి వ్యాపారులు రూ.10వేలు, రూ.25వేలు, రూ.50వేల చొప్పున రుణాలు పొందిన విషయం విదితమే. హామీ లేకుండానే వీధి వ్యాపారులకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణాలు మంజూరు చేస్తాయి. వీటిని వినియోగించుకొని వీధి వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు.



## అర్ధరాత్రి దద్దరిల్లిన నగరం

### జిల్లాలో 9.9 మి.మీ. వర్షపాతం

ఖమ్మం నగరం : గత ఆగస్టు నుంచి జిల్లాను వర్షాలు వీడటం లేదు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా వానలు కురుస్తున్నాయి. ఇప్పటికే చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు పూర్తిగా నిండి అలుగులు ప్రవహిస్తున్నాయి. ఎగువన మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురుస్తున్న వర్షానికి ఖమ్మంలో మున్నేరు వాగుకు సోమవారం సాయంత్రం నుంచి నీటి ప్రవాహం పెరుగుతోంది. ఆదివారం అర్ధరాత్రి ఖమ్మంలో భయంకరమైన ఉరుములతో ఆకాశం దద్దరిల్లింది. నగరవాసులు ఉలిక్కిపడి నిద్రలేచారు. ఇదే సమయంలో భారీ వర్షం కురిసింది. చైతన్యనగర్, ఇందిరానగర్, టేకులపల్లి సహా నగరంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సోమవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమవగా జిల్లాలోని పలుచోట్ల వర్షం పడింది. అల్పపీడన ప్రభావం మరో రెండు రోజులు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం ఉదయం 8.30 నుంచి సోమవారం ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో సగటున 9.90 మి.మీ. వర్షపాతం నమోదైంది. రఘునాథపాలెం మండలంలో అత్యధికంగా 56.0 మి.మీ. కురిసింది. తిరుమలాయపాలెం-30.8, నేలకొండపల్లి-23.2, ముదిగొండ-17.2, పెనుబల్లి-13.2, ఖమ్మం రూరల్ -12.4, కూసుమంచి-11.2, కామేపల్లి, ఖమ్మం అర్బన్‌లో 8.60మి.మీ. వర్షం కురిసింది. జిల్లాలోని ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లలో సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6 వరకు నమోదైన వర్షపాతం వివరాలిలా.. (ఎక్కువగా కురిసిన ప్రాంతాలు).. సదాశివునిపాలెం-47.0, వేంసూరు-35.0, గంగారం-22.3, సత్తుపల్లి జేవీఆర్ ఓసీ-19.8, సత్తుపల్లి-18.0, గౌరారం-10.0, పెనుబల్లి-8.3 మి.మీ.



## రూ.2.50 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

సుజాతనగర్: రూ.2.50 కోట్ల విలువైన 499 కిలోల గంజాయిని కంటెయినర్‌లో తరలిస్తుండగా పోలీసులు స్వాధీనపరచుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. సుజాతనగర్ ఠాణాలో ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజస్థాన్‌కు కంటెయినర్‌లో గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో తనిఖీలు చేపట్టారు. కంటెయినర్‌ను పరిశీలించగా 96 ప్యాకెట్ల గంజాయి లభ్యమైంది. మహారాష్ట్రకు చెందిన జగదీశ్ జయరాం పాటిల్, కర్ణాటకకు చెందిన సంజు కుమార్‌ను అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు మహారాష్ట్రకు చెందిన అమిత్ రోహిదాస్, ఒడిషాకు చెందిన హరి పరారయ్యారు. గతంలోనూ నిందితులపై గంజాయి రవాణా కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు.

కేసుల నమోదులో దేశంలోనే ప్రథమ స్థానం.. గంజాయి రవాణాను నిరోధించడం, కేసుల నమోదులో దేశంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని ఎస్పీ రోహిత్‌రాజు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో రూ.25.89 కోట్ల విలువైన 5,200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 59 కేసులు నమోదయ్యాయని, 189 మందిని అరెస్టు చేశామన్నారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదుతో పాటు వారి ఆస్తులను ఆటాచ్ చేస్తున్నామని వివరించారు.డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీసీఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి జైలు శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 13: చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ, కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం చంద్రుగొండ మండలం అబ్బుగూడెం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి%-%2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్‌బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు మరో చిరుత పులి కూడా మృతదేహంగా కనుగొన్నారు. ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడంతో అడవిలో వెతుకుతూ, చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రోటోఫాస్ అనే విషమందును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి. తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు. అయితే, మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువడంతో ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసులో ప్రాసిక్యూషన్ తరపున నాగలక్ష్మి , విశ్వశాంతి లు వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.

## ఎస్ జీ ఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణారావు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 13: ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్ జిఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గాన్ని రెండు రోజుల పాటు కొత్తగూడెం లో జరిగిన రాష్ట్రస్థాయి సమ్మేళనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐ ఎస్ జి ఎఫ్. జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాక్ మిక్కీ ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎస్ జీఎఫ్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా, సింగరేణి రిటైర్డ్ పర్సనల్ మేనేజర్ పచ్చ రామకృష్ణారావు, కార్యదర్శి గా చిట్టి మల్ల బ్రహ్మం చారి, కోశాధికారిగా దాసరి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ గా ఎం. కళ్యాణిలతో కూడిన నూతన కార్యవర్గంతో జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు మ్యాక్ మిక్కీ ప్రమాణ స్వీకారం చేయించారు.

## గ్రామంలో రెండో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి!

### కదంబపూర్ రైతుల డిమాండ్



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-13 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం కదంబ పూర్ గ్రామంలో సుమారు వరి పంట రెండు వేల మూడు వందలకు పైగా సాగు విస్తీర్ణకు అణువుగా ఉన్నందున రెండు పంటలు వరి పంటలు పండుతున్న నేపథ్యంలో ప్రభుత్వ రెండవ కొనుగోలు కేంద్రం రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత జాయింట్ కలెక్టర్ కు కలిసి విజ్ఞాపన పత్రం అందివ్వడం జరిగింది. అదేవిధంగా జిల్లా మార్కెట్ అధికారి డిసిఒ, సుల్తానాబాద్ సహకార సంఘం అధికారులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ విజ్ఞాపన పత్రం అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు కడారిసునీల్ తోపాటు కదంబ పూర్ గ్రామ నాయకులు రైతులు,గోస్కుల రాజయ్య గోస్కుల కొమురయ్య గుడి గోస్కుల కొమురయ్య మీస సంతోష్, మీస రాజయ్య పెద్దమనిషి రాజయ్య,తొంటి బీరయ్య,గోస్కుల తిరుపతి కరే గంటయ్య గోస్కుల తిరుపతి గోసుకుల జగ్గయ్య గోసుకుల ఐలయ్య, ఎలుక పెల్లి శంకర్, ఓదేలు ,తొంటి మల్లయ్య తిరుపతి,గుంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు..



## అమరజీవి గుండా మల్లేష్ వర్ధంతి వేడుకలు

రామకృష్ణాపూర్ అక్టోబర్ 13 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో అమరజీవి గుండా మల్లేష్ 5వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవితాంతం ప్రజా ఉద్యమాలతోనే గడిచిందని నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మికుల హక్కుల కోసం జరిగిన ఉద్యమాలకు పెద్దన్న పాత్ర వహించారని గుర్తు చేశారు. పీపుల్స్ వార్ మావోయిస్టు నాయకుల బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు, తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్రాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారని తెలిపారు. పేద ప్రజల సమస్యలపై అసెంబ్లీలో నిలదీసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాదండి సాంబయ్య, మిట్టపల్లి పౌల్ తదితరులు పాల్గొన్నారు.